18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 10 జనవరి 2025 | పేజీలు 11

# తిరుపతిలో తప్పు జరిగింది.. క్షమించండి

- టీటీడీ ఈఓ శ్యామలరావు, అడిషినల్ ఈఓ వెంకయ్య చౌదరి బాధ్యతల నిర్వహణలో విఫలం
- అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోంది
- మృతుల ఇళ్లకు టీటీడీ సభ్యులు వెళ్ళి క్షమాపణలు కోరాలి
- టీటీడీ వ్యవహారాల్లో ప్రక్షాళన మొదలవ్వాలి
- వీఐపీలపై కాదు.. సామాన్యుల దర్శనాలపై దృష్టిపెట్టాలి
- తిరుపతి తొక్కిసలాట ఘటన ప్రదేశం పరిశీలన
- క్షతగాత్రులకు పరామర్శ అనంతరం మీడియాతో మాట్లాడినా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**తిరుపతి బ్యూరో/ రూరల్, మేజర్‌న్యూస్:** వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనకు ప్రభుత్వం తరపున క్షమాపణలు చెబుతున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తప్పు జరిగిందని, బాధ్యత తీసుకుంటామని

మిగతా 2లో

## తిరుపతి ఘటన

# నా మనసును కలచివేసింది



- శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో ఎలాంటి అపశ్రుతి జరక్కూడదు
- తిరుమలను పవిత్రమైన దివ్యక్షేత్రంగా ఎప్పుడూ నిలబెట్టాలన్నదే నా తపన
- తిరుమల పవిత్రతను కాపాడే బాధ్యత నాది
- భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయాలు
- ఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం
- కాంట్రాక్టు ఉద్యోగాలు ఇచ్చి అన్నివిధాలా ఆదుకుంటాం
- తిరుమల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉంది
- మీడియాతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**తిరుపతి బ్యూరో/ రూరల్, మేజర్‌న్యూస్:**

తిరుపతి సంఘటన చాలా బాధాకరమైన ఘటన అని, ఇది మనసును కలచివేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం టీటీడీ పరిపాలన భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎప్పుడూ మనసా వాచా ఎలాంటి అపశ్రుతీ జరక్కూడదు.. పవిత్రమైన దివ్యక్షేత్రంగా ఎప్పుడూ నిలబెట్టాలన్నదే తన తాపత్రయమని, ఓ భక్తునిగా, ముఖ్యమంత్రిగా తిరుమల దివ్యక్షేత్ర పవిత్రతను కాపాడే బాధ్యతను ఎప్పుడూ తీసుకుంటున్నానని.. ఇకపైనా తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. సంఘటన స్థలాన్ని చాలా నిశితంగా పరిశీలించి, ఆసు పత్రికి వెళ్లి అందరితోనూ మాట్లాడానని, కొందరు తమ కుటుంబసభ్యుల్ని, బంధువుల్ని, గ్రామస్థుల్ని పోగొట్టుకున్నవారు ఉన్నారని.. వారితోనూ మాట్లాడినట్లు తెలిపారు. అనంతరం కార్యాలయంలో సమీక్షించామని, అన్ని కోణాల్లోనూ సమాచారం ఉంటే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సరైన నిర్ణయాలు తీసుకోవాలనేది తన ఉద్దేశమని తెలి పారు. బోర్డు ఛైర్మన్, ఈఓ, సభ్యులకు కూడా స్పష్టమైన ఆదేశాలిస్తున్నా. నిర్ణయాలపై బోర్డులో చర్చించి, వాటిని అమలుచేస్తారు.

ఈ పవిత్ర క్షేత్రంలో అసమర్థతతోగానీ, అనాలోచిత చర్యల వల్లగానీ చేసిన పనుల వల్ల పవిత్రత దెబ్బతినే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. తెలిసిచేసి నా, తెలియక చేసినా తప్పుతప్పే. అందరం కలిసి ఇక్కడ దేవునికి సేవ చేస్తున్నామనే భావన ఉండాలి. రాజకీయాలు చేయడానికి వీల్లేదు. రాజకీయాలకు అతీతంగా వేంకటేశ్వరునికి సేవచేస్తున్నామనే భావనతో అందరం ముందుకెళ్లాల్సిన అవసరముంది. భక్తుల మనోభావాల గురించి చెబుతూ కొండపై ఉన్నప్పుడు ఎంతసేపైనా క్యూలైన్లలో ఉంటాం. స్వామివారిని తలచుకుంటూ ఆయన లీలలు గుర్తుచేసుకుంటూ దేవునిసేవలో సన్నిధిలో ఉంటాం.. కానీ, తిరుపతిలో టోకెన్లు ఇవ్వడం మాకు సరైందని అనిపించడంలేదని భక్తులు చెప్పినట్లు

మిగతా 4లో

## మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ:25లక్షలు నష్టపరిహారం

సంఘటనపై పూర్తి విచారణ తర్వాత కఠిన చర్యలు తీసుకుంటాం

మంత్రుల బృందం

వివరాలు 8లో





## వైఎస్ఆర్సీపీ సారథి...

# విజయాల వారధి



- సన్నారెడ్డి విమర్శలకు ఎదురొడ్డి
- నాయకత్వంలో రాజసం.. రాజకీయాలలో తిరుగులేని ప్రస్థానం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ఆయన సమస్యలకు ఎదురొడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేసిన కార్యసాధకుడిగా పేరొందారు. నాడు తెలుగుదేశం కంచుకోటైన చిట్టమూరులో ఖాళీ అయిందన్న వైయస్సార్సీపీకి ఒకే ఒక్కడై చరిత్రను తిరగరాశాడు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభంజనంలోనూ చిట్టమూరులో చెక్కుచెదరని ఓటు బ్యాంకుతో వైయస్సార్సీపీకి మెజారిటీలో తగ్గేదేలే అంటూ తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు. అవమానాలు, ఆర్థిక భారాలకు తట్టుకుని పార్టీ కార్యకర్తలు, నాయకులకు భరోసాగా నిలిచారు. పార్టీని విజయ తీరాలకు చేర్చి, మెజారిటీలో చరిత్ర సృష్టించారు. ఒంటిచేత్తో పార్టీని బలోపేతం చేసి ఎవ్వరికీ అందనంత ఆకాశంలో నిలిపారు. సొంత పార్టీలో

మిగతా 2లో

## క్షతగాత్రులకు సీఎం, డిప్యూటీ సీఎం పరామర్శ





**తిరుపతి బ్యూరో/ రూరల్, మేజర్‌న్యూస్:** బుధవారం రాత్రి తిరుపతిలో వైకుంఠ ఏకాదశికి వైకుంఠ ఏకాదశి దర్శనం టికెట్లు పొందుట సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో గాయాలకు గురై స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు వేర్వేరుగా పరామర్శించారు. వారితోపాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, అనిత, ఆనం రామనారాయణ రెడ్డి, కొలుసు పార్ధసారథి, నిమ్మల రామానాయుడు, సత్యకుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌లు పరామర్శించారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని టిడిపి తిరుపతి పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి పేర్కొన్నారు. గురువారం గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. శ్రావణి చేతుల మీదగా ముగ్గుల పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన వారికి, పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. మట్టం శ్రావణి రెడ్డిని పాఠశాల సిబ్బంది శాలువా, పూలమాలతో సత్కరించి మెమొంటోను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ చిరంజీవి, ఎస్.కె సందాని, పి.శంకరయ్య, కె.శ్రీనివాసరావు, ఏ.రాజశేఖర్, పి.శ్రీవాణి, జె.లోకేశ్వరి, ఎం.రాఘవేంద్రరావు, ఎం.మల్లికార్జున, సిహెచ్, నజీర్ సిహెచ్.గోపి, ఎస్.కె జమీల పాల్గొన్నారు.



## తప్పుడు క్లైయిమ్స్ భవిష్యత్తులో చిక్కులు తప్పవు

### ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్

**గూడూరు, మేజర్‌న్యూస్:** పన్ను చెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడితే భవిష్యత్‌లో అయినా తిప్పలు తప్పవని ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ టివి వంశీదర్ పేర్కొన్నారు. గురువారం ఉదయం మహేంద్ర ఎలైట్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదాయ పన్ను చెల్లింపుదారులు ఆదాయ పన్ను శాఖ సాంకేతిక పరంగా చాలా మార్పులు తీసుకొచ్చిందన్నారు. నాగరికతకు పెట్టే ఖర్చు పన్ను అని,చెల్లించే మొత్తాల నుంచే ప్రభుత్వం ప్రజావసరాలు,అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు. పన్ను బాధ్యతగా చెల్లించినప్పుడే సమాజం దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. చాలామంది తప్పుడు క్లైయిమ్ లు సమర్పిస్తున్నారని, భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అనంతరం అదనపు కమిషనర్‌ను సిఏ శ్రీకంతి రామ్మోహన్ రావులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కంటాక్స్ అధికారి ఆర్ మోహన్ క్రిష్ణ, ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్ స్పెక్టర్ నాగరాజు, చార్టెర్డ్ అకౌంట్స్ ఆర్.రామ్మోహన్ రావు, చంద్రమౌళి, వీ.ఎం.సి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో కృప సేవా చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. గురవారం షేక్ బాషా, షేక్ బషీర దంపతుల సహాయ, సహకారంతో ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు, సయ్యద్. సాదిక్, సయ్యద్. పర్వీన్, అత్తి మంజరి గోపాల్, ధోనిపర్తి దామోదర రావు,పెయ్యల రమణయ్య, సురేంద్రబాబు, ప్రతాప్ కుమార్, కంట్ల కళ్యాణ్ వృద్ధాశ్రమం నిర్వాహరాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 2న వెంకట గాయత్రి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

### మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 2న వెంకట తిరుపతిలో వెంకట గాయత్రి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను కుప్పం నియో జకవర్గం పరిధిలోని బ్రాహ్మణ కుటుంబ సభ్యులు అందరూ సద్వి నియోగం చేసుకోవాలని కుప్పం మున్సిపల్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్ కోరారు. ఆయన మాట్లాడుతూ సామూహిక షష్ఠి పూర్తి 60, 70, 80 సంవత్సరాలు నిండిన దంపతులకు షష్ఠిపూర్తి ,భీమ రథశాంతి, సహస్ర చంద్ర దర్శన, ఆయుష్ హెూమం గణపతి హెూమం మరియు సహస్ర ధారాభిషేకం, వస్త్రాబి. షేకం వస్త్ర బహుకరణ,వేద శ్రయ సాతూ, మంగళ ధారణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 16 వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న బ్రాహ్మణ వధూవరులకు, పురోహితులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోబడును అని తెలిపారు. కుప్పం ప్రాంతంలోని బ్రాహ్మణ కుటుంబ సభ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



ఈ కార్యక్రమంలో ఆలిండియా ఛైర్మన్ ఎఫ్ఓబిఎంబిఎస్ ఛైర్మన్ సీఆర్కేశేషగిరిరావు, సభ్యులు పి. కామేశ్వరరావు, పద్మావతి ,ప్రసాద్ రావు, కుప్పం ఎక్స్ మున్సిపల్ ఛైర్మన్ ప్రముఖులు డాక్టర్ సుధీర్ ,అడ్వకేట్ మధుసూదన్ రావు ,శ్రీ హరికృష్ణ పఅడ్వకేట్, శ్రీకాంత్ , బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శ్రీ బాల సుబ్రహ్మణ్యం, సోముస్వామి వీరందరూ పత్రిక విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా ఫిబ్రవరి 2న జరిగే సామూహిక ఉచిత వివాహ వేదిక కార్యక్రమానికి కూడా హాజరుకావాలని కోరారు. స్థలము: శ్రీ పాధిక మండపం కంచి మఠం ఎదురుగా ఇస్కాన్ టెంపుల్ , వినాయక నగర్ తిరుపతి. కప్పం బ్రాహ్మణ కుటుంబసభ్యులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సినదిగా పైవారు కోరారు.

# తిరుపతిలో తప్పు జరిగింది... క్షమించండి

(మొదటిపేజీ తరువాయి)



పవన్ కల్యాణ్ తెలిపారు. మృతుల కుటుంబీకులు, క్షతగాత్రులు, రాష్ట్ర ప్రజలు, వేంకటేశ్వర స్వామి భక్తులు, హైందవ ధర్మాన్ని ప్రతి ఒక్కరినీ క్షమించమని ప్రభుత్వం కోరుతోందన్నారు. గురువారం సాయంత్రం పవన్‌కల్యాణ్ తిరుపతి చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా తొక్కిసలాట చోటు చేసుకున్న బైరాగిపట్టెడ ప్రాంతంలోని పద్మావతి పార్క్, రామానాయుడు పబ్లిక్‌స్కూల్ పరిసరాలను పరిశీలించారు. అక్కడ తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యులు ఆనందసాయి, జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు ఎస్పీ, డిఎస్పీలతో చర్చించారు. ప్రమాదానికిగల కారణాల గురించి ప్రశ్నించారు. అక్కడి నుంచి స్విమ్స్ కు చేరుకొని చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్నవారినీ, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ తొక్కిసలాట ఘటనకు టీటీడీ ఈఓ శ్యామలరావు, అడిషినల్ ఈఓ వెంకయ్య చౌదరి బాధ్యత తీసుకోవాలి. వారు తమ బాధ్యతల నిర్వహణలో విఫలమయ్యారు. వారి మధ్య, పాలక మండలి మధ్య గ్యాప్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఘటన చోటు చేసుకున్న ప్రాంతంలో పోలీసులు బాధ్యత తీసుకోవాలి. క్రౌడ్ మేనేజ్మెంట్ సరిగా జరగలేదని భక్తులు చెబుతున్నారు. టీటీడీ సిబ్బంది, పోలీసులు ఉండి కూడా ఆరుగురు భక్తుల ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఇంతమంది పోలీసు అధికారులున్నా తప్పు ఎందుకు జగిరింది? పోలీసు శాఖ నిర్లక్ష్యంపై సిఎం దృష్టికీ, డీజీపీ దృష్టికీ తీసుకువెళ్తాను.

**ప్రక్షాళన మొదలు కావాలి...** తొక్కిసలాట జరిగితే సహాయక చర్యలు ఎలా ఉండాలనే ప్రణాళిక కూడా లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అధికారులు చేసిన తప్పులకు మేము తిట్లు తింటున్నాము. వ్యక్తులు చేసిన తప్పులు రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్నాయి. ప్రక్షాళన మొదలు కావాల్సిన అవసరం ఉంది. ఈఓ శ్యామల రావు, ఏఈఓ శ్రీ వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు ఛైర్మన్ మేల్కొవాలి. వీఐపీలపై కాదు సామాన్యులకు దర్శనాలపై దృష్టిపెట్టాలి. మృతుల కుటుంబాల దగ్గరకు టీటీడీ సభ్యులు, అధికారులు వెళ్ళి క్షమాపణలు చెప్పాలన్నారు.

## దేవుడు వరమిచ్చినా పూజారి అనుగ్రహం లేదాయే!

### సిలికా డీలర్ల ఆందోళన.. తనిఖీలు చేస్తున్నాం : ఎడి మైన్స్

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అనుమతి ఇచ్చినా మైనింగ్ అధికారుల కాలయాపనపై సిలికా డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏడు నెలలుగామైనింగ్ కార్యకలాపాలను ప్రభుత్వం నిలిపి వేయడంపై సిలికా డీలర్ల అసోసియేషన్ ఆందోళన చెందుతున్నారు. ఇష్టపికే పలు మార్లు తనిఖీలు నిర్వహించిన మైనింగ్ అధికారులు జరిమానాలు విధించారు. ఈ జరిమానాలు చెల్లించిన డీలర్లకు అనుమతులు మంజూరు చేస్తారని భావించారు. అయితే సిలికామైనింగ్ కార్యకలాపాలను నియంత్రించే లక్ష్యంతో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. దీంతో సిలికా డీలర్లు తీవ్రంగా నష్టపోయారు. సిలికా గనుల యజమానులను వదిలేసి డీలర్లపై ప్రతాపం చూపడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. రెండు రోజుల క్రితం చిల్లకూరు, కోట మండలాల పరిధిలోని దాదాపు 18సిలికా డీలర్లకు అనుమతులు వచ్చినట్లు తెల్సింది. అనుమతులు వచ్చినా మైనింగ్ అధికారులు పాస్‌లు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే వ్యాపారం నిలిచి పోయి ఆర్థికంగా దిగాలు పడిన డీలర్లకు అనుమతులు వచ్చినా అధికారులు అనుమతులు ఇవ్వక పోవడం విశేషం. ఇప్పటికే అనుమతుల కోసం మైఇంగ్ అధికారులు సూచించిన విధంగా జరిమాన చెల్లించడం, కెమెరాలు బిగించడం వంటి చర్యలతో ఆర్థికంగా మరింత భారమైనా భరించినట్లు పేర్కొంటున్నారు. మైనింగ్ అదికారులు పేర్కొన్నట్లు పెట్టిన కెమెరాలు పలు చోట్ల చోరీలకు గురైనట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్ అధికారుల నిర్వాహం కారణంగా పనులు లేక పోవడంతో యార్డుల వద్ద చోరీలు జరుగుతున్నట్లు పేర్కొంటున్నారు. అనుమతులు వచ్చిన యార్డులకు వెంటనే పాస్‌లు విడుదల చేయాలని కోరుతున్నారు. సిలికా డీలర్లకు అనుమతులు మంజూరు విజయమై మైనింగ్ ఎడి శ్రీనివాసరావును వివరణ కోరగా ప్రస్తుతం ఐదు మైకా గనులకు అనుమతులు ఇచ్చి ఉన్నట్లు తెలిపారు. సిలికా యార్డుల విషయమై ప్రశ్నించగా తనిఖీలు జరుగుతున్నాయని పూర్తైన వెంటనే ప్రభుత్వ అనుమతులకు ఇనుగుణంగా చర్యలు ఉంటాయన్నారు.

## వైయస్సార్సీపీ సారథి.. విజయాల వారధి

(మొదటిపేజీ తరువాయి)

గ్రూపులు,అధికార పార్టీ ఎత్తులు,చిత్తులు అన్నింటినీ ఎదుర్కొని పార్టీకి,పార్టీని నమ్ముకున్న వారికి అండగా నిలబడ్డారు ఆయన.రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చిన ఆయన కొంతైనా ప్రజా సేవ చేయాలన్న సంకల్పంతో రాజకీయాలలో రంగప్రవేశం చేశారు.తండ్రి సన్నారెడ్డి సూర్య ప్రకాశ్ రెడ్డి ఆశయ సాధనకు మొక్కవోని పట్టుదల, అకుంఠితదీక్ష, నాయకత్వ రాజసంతో ఇంతింతై వటుడింతై అన్న చందాగా ఎదిగి వైయస్సార్సీపీకి చారిత్రాత్మక విజయాలను అందించి,సాధించి పెట్టారు.అధినేత జగన్మోహన్ రెడ్డితోనే శభాష్ అనిపించుకున్నారు. చిట్టమూరు రాజకీయాలలో తిరుగు లేని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజలు మెచ్చిన నేత, నిజాయితీ గల నాయకుడిగా కార్యకర్తలలో పేరు సంపాదించుకున్న వైయస్సార్సిపి చిట్టమూరు మండల అధ్యక్షులు, సొంత పార్టీ కార్యకర్తల్లో జేజేలు అందుకుంటున్న ప్రజానేత సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రస్థానంపై ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందించిన సమాచారం మేరకు మేజర్‌న్యూస్ ప్రత్యేక కథనం.

రాజకీయాలలో విమర్శలు సర్వసాధారణం.వాటిని ఎదుర్కొన్నారు. రాజకీయాలలో అవమానాలు ఆయనకు కొత్తేమి కాదు.ఎన్ని కష్టాలు ఎదురైనా మొక్కవోని సంకల్పబలంతో పట్టు సడలని నాయకత్వ పటిమ గల సమర్థవంతమైన నాయకత్వం ఆయన సొంతమన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజారిటీ సాధించిన సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రతిపక్ష నేతగా కష్టాలు, మరోవైపు నమ్ముకున్న జగనన్న సిద్ధాంతాల కోసం ఎక్కడ వెనకడుగు వేయక పార్టీని బలోపేతానికి సమన్వయంతో కార్యకర్తలు, నాయకులతో కలసి నడుస్తున్నారన్నారు.ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సామాజిక న్యాయం,నవరత్న పథకాల అమలు,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి పనిచేశారన్నారు.నమ్మి గెలిపిస్తే అక్కరకురాని చుట్టంలా మారిన వెలగపల్లితో విభేదించడంతో సన్నారెడ్డి జగనన్న అభివృద్ధిని పూర్తిస్థాయిలో నిర్వహించలేక పోయారన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీలను అమలు కాకపోవడం, పాలనపై పట్టు కోల్పోవడం,ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించేందుకు ప్రజాక్షేత్రంలోకి వస్తున్న అధినేత జగనన్నకు అండగా,సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డికి తోడుగా నాయకులు, కార్యకర్తలు పలువురు సిద్ధంగా ఉన్నామన్నారు.



### మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలసిన సన్నారెడ్డి శ్రీనివాసులు.. ఆప్యాయంగా పలకరించిన జగన్మోహన్ రెడ్డి

వైయస్సార్సిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయకుల భేటీలో భాగంగా సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి కలిశారు.జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించగా స్థానిక రాజకీయ అంశాలు పరిస్థితులను గూర్చి సన్నారెడ్డి వివరించగా నాయకులు అధైర్య పడవద్దని చెప్పి,ప్రజా పోరాటాలకి సిద్ధం కావాలని చెప్పారన్నారు.

## రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతవరం గ్రామంలోని రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సంక్రాంతి సంభరాలు ఘనంగా జరుపుకొన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు ముగ్గులు వేసి గొబ్బెమ్మను పెట్టి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా భోగి మంటలు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యల్లసిరి బాల చెన్నయ్య సంక్రాంతి పండగల యొక్క విశిష్ఠతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గుమ్మడి వెంకటసుబ్బయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.



## గ్రామ సేవకుడు వెంకయ్య ఆకస్మిక మృతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆరూరు గ్రామ సేవకుడు బద్దిగ వెంకయ్య (70) గురువారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. స్థానికులు, బాధితుల కథనం మేరకు ఏడు పదుల వయసులోనూ ఆరోగ్యంగా విధి నిర్వహణలో పారదర్శకంగా పనిచేసే వెంకయ్య అందరితో కలుపుగోలుతనంగా పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. ఆయన మరణం తీరనిలోటని పలువురు సంతాపం,కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆరూరు కరణంగా తన తండ్రి రమణయ్య కాలం నుండి పని చేసిన వెంకయ్య మరణం తీరని లోటన్న తెదేపా మండల కార్యదర్శి గిరిబాబు నాయుడు,స్థానిక ఎంపీటీసీ ఆరూరు భార్గవిలు మృతుడు అంత్యక్రియలకు రూ.5వేలు అందజేయగా,రెవెన్యూ అధికారులు మరో రూ.5వేలు అందజేశారు. స్థానిక ఇన్చార్జి తహసిల్దార్ పద్మావతి, రెవెన్యూ అధికారి నిరంజన్ కుమార్, వీఆర్వో శ్రీనివాసులుతో కలసి గిరిబాబు నాయుడు దంపతులు వెంకయ్య మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, అంత్యక్రియల నిమిత్తం మొత్తం రూ.10వేలు నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.



## నగర పాలక సంస్థలో టీడీఆర్ కమిటీ సమావేశం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం కమిషనర్ నరసింహ ప్రసాద్ అధ్యక్షతన టీడీఆర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా కమిటీ సభ్యులు టీడీఆర్ జారీ అంశంపై చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రికార్డులను పరిశీలించి, టీడీఆర్ జారీపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. సమావేశంలో టీడీఆర్ కమిటీ సభ్యులు ఏసీపీ నాగేంద్ర, తహశీల్దార్ కళావతి, సబ్ రిజిస్ట్రార్ విజయ్, చుడా పీవో మోహన్ ప్రణాళిక విభాగం అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ పరిధిలోనే సత్యనారాయణపురం ఎంపీపీ పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలతో విచ్చేసి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్కూల్ ఆవరణంలో భోగి మంటలు నిర్వహించి గంగిరెద్దులతో ఆటపాటలాడారు. ఈ కార్యక్రమంలో డివైఈఓ బాలాజీ, అర్బన్ ఎంఈఓ-2 భాస్కర్‌నాయక్, హెడ్మాస్టర్ వేణుగోపాల్, ఉపాధ్యాయ బృందం గీత, దుర్గా భవాని, వెంకటరమణ రెడ్డి, సిఆర్‌పిలు, స్కూల్ కమిటీ మెంబర్లు, విద్యా ర్థులు వారికి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఎస్వీయూలో సంక్రాంతి సంబరాలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు భారీ ఎత్తున పాల్గొని మన సంస్కృతి ఉట్టిపడేలా ముగ్గులు వేశారు. వేసిన వారిలో వాళ్ల ప్రతిభను గుర్తించి బహుమతులను ఇచ్చారు. ఒకటి, రెండు, మూడవ బహుమతులను శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ సిహెచ్ అప్పారావు చేతుల మీదుగా బహుమతులు ఇచ్చారు. రిజిస్టర్ భూపతి నాయుడు, అలాగే ఎస్వియు నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పీకే సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు గుర్రంకొండ శ్రీధర్ యన్.సుబ్రహ్మణ్యం, వైస్ ప్రెసిడెంట్ మురళి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కోఆర్డినేటర్ మనోజ్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.



## గాయపడిన వారికి గోవర్ధన్ రెడ్డి పరామర్శ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీలో తొక్కిసలాటలో గాయపడి మృతి చెందిన వారి తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని మృతి చెందిన కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మారుసాను గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ కుటుంబీకులు పడే వేదనను చూసి బయట రాష్ట్రాల నుంచి వచ్చినటువంటి వారిని ఆవేదంలో ఉన్నవారిని పరామర్శించి పోస్టుమార్టం సెంటర్ దగ్గర ఉండి నేరుగా మిమ్మల్ని కలవలేక పోతున్నాను ప్రతి ఒక్కరూ ఇది ప్రభుత్వ వైఫల్యంగా భావించి టెక్నాలజీ అభివృద్ధి చెందినప్పుడు కూడా ఇంకా ఇలాంటి జరగటం బాధాకరం. మృతి చెందిన కుటుంబానికి ఒకరికిఉద్యోగం గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.



## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

**రీజనల్ డైరెక్టర్ పి. విశ్వనాథ్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వార్డు సచివాలయాల పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, పీజీఆర్ఎస్, ఆన్‌లైన్ ద్వారా అందే ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని అనంతపురం రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి.విశ్వనాథ్ అధికారులను, వార్డు కార్యదర్శులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆయన నగరపాలక సంస్థ పరిధిలో 49వ వార్డు తిమ్మసముద్రం సచివాలయాన్ని తనిఖీ చేశారు. వార్డు సచివాలయం పరిధిలో పన్నుల వసూళ్లపై సమీక్షించారు. డిమాండ్, ఇప్పటి వరకు చేసిన వసూళ్లు, బకాయిలు, దీర్ఘకాలిక బకాయిల వసూళ్లపై ఆరా తీశారు. పట్టణ ప్రణాళిక విభాగం సంబంధించి దరఖాస్తులు, అనుమతుల మంజూరు అంశాలను పరిశీలించారు. వార్డు సచివాలయంలో కార్యదర్శులు హాజర నమోదు, మూమెంట్ రిజిస్టర్, పబ్లిక్ సర్వీసెస్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. వార్డు సచివాలయానికి వచ్చే ప్రజలతో సామరస్యంగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, పన్నులను పూర్తిస్థాయిలో వసూలు చేయడం ద్వారా నగరపాలక ఆదాయం పెంచాలన్నారు. ఆర్డీ వెంట కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, ఇతర అధికారులు ఉన్నారు.



## భక్తుల మృతి బాధాకరం

**తిరుపతిలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టికెట్ల కోసం ఏర్పాటుచేసిన క్యూలైన్లలో జరిగిన తొక్కిసిలాటలో స్వామి వారి భక్తులు మృతి చెందడం అత్యంత బాధాకర విషయం అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ విచారం వ్యక్తం చేశారు. గురువారం ఆయన తిరుపతి చేరుకొని సిమ్స్‌ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రభుత్వంఅన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మెరుగైన వైద్య సేవలు అందించి బాధితులు త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులను కోరారు. జరిగిన సంఘటనపై తితిదే చైర్మన్ బిఆర్.నాయుడుతో మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి స్థానికంగా పర్యటించారు. అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుకోకుండా జరిగిన ఇలాంటి దురదృష్టకర సంఘటనలను రాజకీయం చేయకుండా మానవతా దృక్పథంతో స్పందించాలన్నారు. అనవసర ఆరోపణలు లేకుండా బాధితులకు మనోధైర్యాన్ని నింపి బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

## బోయకొండ గంగమ్మ హుండీ ఆదాయం రూ.58.68లక్షలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో గురువారం జరిగిన హుండీ లెక్కింపులో దేవస్థాన ఆదాయం 42రోజులకు నగదు రూపంలో రూ.58,68,134లు, బంగారు 18గ్రాములు, వెండి 420 గ్రాములు, ఫారెన్ కరెన్సీ- సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ కువైట్ (1దినార్) -4, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ కువైట్ (5 దినార్) -ఒక నోటు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యూ.ఏ.ఈ. (5 దిర్హాం) ఒక నోటు, సెంట్దల్ బ్యాంక్ ఆఫ్ యూ.ఏ.ఈ (10 దిర్హాం) ఒక నోటు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యు.ఏ.ఈ (100 దిర్హాం) రెండు నోట్లు మరియు శ్రీ రణభేరి గంగమ్మ దేవస్థానము ఆదాయం రూ. 33,188.00 వచ్చినవి. సదరు లెక్కింపునకు దేవస్థాన ఉప కమీషనరు, కార్యనిర్వహణాధికారి జె.ఏకాంబరం, పలమనేరు, పుంగనూరు గ్రూపు దేవస్థానముల కార్యనిర్వహణాధికారి (గ్రేడ్-2) కె.కమలాకర్, చౌడేపల్లి పోలీస్ సిబ్బంది, ఐసిఐసిఐ బ్యాంక్, దిగువపల్లి వారు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తూపిలిపాలెం వద్ద సముద్ర తీరంలో ఇద్దరు యువకులు గల్లంతు

**గాలింపు చర్యల్లో పోలీసులు, మత్స్యకారులు**





**వాకాడు, మేజర్‌న్యూస్:**

వాకాడు మండలం తూపిలి పాలెం వద్ద సముద్ర తీరంలో ఇద్దరు యువకులు గల్లంతవడంతో గ్రామంలో విషాదం నెలకొంది. గురువారం సరదాగా సముద్ర తీరానికి ఎనిమిది మంది స్నేహితులు కలిసి వెళ్లారు. 8 మంది స్నేహితులు కలిసి సముద్రంలోకి ఈత కొడుతుండగా రాకాసి అలలు దాటికి 8 మంది వెళ్లిన యువకులు ఆరు మంది ఒడ్డుకు చేరుకున్నారు, ఇద్దరు యువకులు గల్లంతయ్యారు, వివరాల్లోకి వెళితే చిట్టమూరు మండలం మండలం కొక్కుపాలెం గ్రామానికి చెందిన భాను ప్రకాష్ (17), వాకాడు మండలం వైట్ కుప్పం గ్రామానికి చెందిన లోకేష్ అనే యువకుడు (18) సముద్రంలోకి ఈతకు వెళ్లి ఇద్దరు కనిపించలేదు. ఒడ్డుకు చేరుకున్న ఆరు మంది యువకులు వాకాడు పోలీసులు సమాచారం అందించడంతో పోలీసుల రంగంలోకి దిగి మత్స్యకారుల సహాయం తీసుకొని గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు.



# వైకుంఠ దర్శనం టోకెన్లు జారీ విషయంలో జరిగిన దుర్ఘటన చాలా బాధాకరం

## – టీటీడీ మాజీ బోర్డు సభ్యులు ఓ వి రమణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** గతంలో ఇంతకు మించి భక్తులు అధిక సంఖ్యలో తిరుపతికి చేరుకున్నారు. ఇలాంటి సంఘటనలు ఎన్నడూ జరగలేదని టిటిడి మాజీ బోర్డు సభ్యులు ఓ వి రమణ అన్నారు. గతంలో తిరుమల ఘాట్రోడ్లో 36 మంది భక్తులతో బస్సు లోయలో పడింది. అయినా ఒక ప్రాణం కూడా తీసుకోకుండా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర కాపాడారు గత వైసిపి ప్రభుత్వం లో ఆగమ శాస్త్రాలకు విరుద్ధంగా అనుసరిస్తున్న విధివిధానాలను గుడ్డిగా ఇప్పటి అధికారులు, పాలకమండలి పాటించడం పెద్ద తప్పు వైకుంఠ ఏకాదశి , ద్వాదశి కాకుండా ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా 10 రోజులు చేయడం అపస్మృతులకు మూలం అని ఆయన తెలిపారు. గత ఈవో ధర్మారెడ్డి తప్పుడు ఆగమాలతో, సాంప్రదాయాలను పూర్తి విరుద్ధంగా చేయడంతో గత వైసిపి ప్రభుత్వాం తలమునకులై పోయింది. వాటిని గుడ్డిగా నమ్మి పది రోజులు వైకుంఠ ద్వారం తెరవడం ఆగమ సలహాలను పాటించకపోవడం, ఇప్పుడు ప్రభుత్వానికి తీరిన మచ్చగా మిగులుతుందని పలువురు శ్రీవారి భక్తులు, ఆగమ సలహాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘోరానికి ముఖ్య కారణం ఫ్రీ దర్శనం నిలిపివేయడం నడకదారి దర్శనాలను నిలిపివేయడంతో తిరుమలలో ఉన్న 32 కంపార్ట్మెంట్లు ఖాళీగా ఉన్నాయి. ఆ 32 కంపార్ట్మెంట్లు ఖాళీ లేకుండా భక్తులతో నిండి ఉంటే తిరుపతిలో ఇంత గుంపులు గుంపులుగా భక్తులు ప్రత్యక్షమయ్యేవారు కాదు, అలా గుంపులు గుంపులుగా చేరుకున్న భక్తులను బందెల దొడ్డిలో తోలినట్టుగా పార్కులోకి పంపడం, భక్తుల ఆవేదప తొక్కిసులాట జరపకుండా నిర్లక్ష్యం వహించిన పోలీసు వ్యవస్థ టిటిడి వ్యవస్థ పై పలు రకాల విమర్శలు వెలువెత్తుతున్నాయి, చైర్మన్ , ఈవోలు ప్రచారాలకే పరిమితమై, సామాన్య భక్తులకు పెద్ద పీట వేసానంటూ.. ఫ్రీ దర్శనాలను, కాలి నడకదారి దర్శనాలను నిలిపివేయడం వైకుంఠ ఏకాదశి దర్శనాల విషయంలో ఘోర పరాజయానికి గురయ్యారు చైర్మన్ ఈవో అనుభవ రాహిత్యం అధిపతి పోరు తో ఈ ఘోర అపశృతులు జరిగాయని పలువురు విమర్శిస్తున్నారని, ఇందుకు మూల కారణం కూడా చైర్మన్ ఎస్పీ ఈవో పర్సనల్ ఈవో లు విజిలెన్స్ ఉన్నతాధికారి అందరూ కొత్తవారు కావడంతో అనుభవం లేకపోవడంతో అనుభవజ్ఞుల సలహాలు తీసుకుపోవడం తీసుకోకుండా పోవడం.., వారి సూచనలు పాటించకపోవడంతో.. ఇలాంటి ఘోరం జరిగిందని అంటున్నారు

# కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్వాగతం పలికిన పిసి రాయల్



**తిరుపతి, రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఈరోజు తిరుపతి విమానాశ్రయం లో కేంద్ర పౌర శాఖామాత్యులు రామ్మోహన్ నాయుడు కిభారత ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సభ్యులు పిసి రాయల్ పుష్పగుచ్ఛం ఇచ్చిన స్వాగతం పలికారు. పలు సమస్యలు మంత్రికి విన్నవించారు. ఆయన సానుకూలంగా స్పందించి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు జన్మదిన వేడుకలు



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు జన్మదిన వేడుకలు మండలంలో అంగరంగ వైభవంగా తెలుగుదేశం పార్టీ తయ్యూరు మాజీ ఎంపీటీసీ తిరుమలేష్ టిడిపి యువ నాయకుడు సాఫ్ట్వేర్ బాలు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పండ్లు పంచిపెట్టారు, అనంతరం ప్రాథమిక హాస్పిటల్ లోని రోగులకు పండ్లు ఇవ్వడం జరిగింది. తరువాత ఎమ్మార్వో లోకనాథ్ పిలై ఎంపీడీవో మోహన్ మురళిని సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గిరి ,ఏపిఎం రోజా, మాజీ ఎంపీటీసీ వేమన్న నాయుడు టెక్నికల్ అసిస్టెంట్ బాలన్ ,తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ తిరుమల, టిడిపి యువ నాయకుడు సాఫ్ట్వేర్ బాలు, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ టిడిపి నాయకుడు లోకనాథం మధు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాముల మిట్ట ప్రాథమిక పాఠశాల లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా పాఠశాల ఆవరణంలో పాఠశాల హెడ్మాస్టర్ ఉస్మాన్ భాష ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ పాల్గొని పతంగులు పోటీలు, రంగ వల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు,రైతులు పండుగగా పెద్ద పండుగ పిలిచే సంక్రాంతి విశిష్టత తెలుపుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవాలని హెచ్ఎం తెలిపారు. ఈ కార్య క్రమంలో పాఠశాల చైర్మన్ మునిరాజ ,గ్రామ పెద్ద చిరంజీవి రెడ్డి ,సి ఆర్ఎం టి ఎం మూనేష్, హెడ్ మాస్టర్ షేక్ ఉస్మాన్ బాషా పాల్గొన్నారు.

# పిఇఎస్ ఆసుపత్రిలో వైద్య రికార్డులు పొందండి...

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** స్థానిక పిఈఎస్ మెడికల్ ఆసుపత్రి నందు 2019వ సంవత్సరమునకు మునుపు ఆసుపత్రి నందు అడ్మిట్ కాబడి వైద్యం పొందిన వారి వైద్య పరీక్షల రికార్డును ఆసుపత్రి పాలసీ ప్రకారం తొలగించబడనని గురువారం నాడు ఆసుపత్రి యాజమాన్యం వారు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదురు కాలం నందు ఆసుపత్రిలో అడ్మిట్ కాబడి వైద్యం పొందినవారు తమ యొక్క రికార్డును ఫిబ్రవరి 20వ తేదీ లోపల ఆసుపత్రి వారిని సంప్రదించి వారి రికార్డులను పొందవచ్చని మెడికల్ సూపర్డెంట్ డా. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం తెలియజేశారు.

# సూర్య దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. కార్మికుల పక్షపాత. వాస్తవాలకు ప్రతిరూపం. సూర్య దినపత్రిక 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేతలు. సూర్యా దినపత్రిక శ్రీకాళహస్తి నియోజకవర్గం మండలాలు విలేకరులు పాల్గొన్నారు.




# జడ్పీ హైస్కూల్ ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

**- రూ.38.50 లక్షలతో పిచ్చాటూరు హైస్కూల్ ప్రహరీ నిర్మాణం**
**- విద్యాశాఖ మంత్రి నారా లోకేస్‌కు ఆదిమూలం కృతజ్ఞతలు**

**పుత్తూరు, (పిచ్చాటూరు) మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు పేద విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. మొత్తం 9 ఎకరాలు విశాల విస్తీర్ణం ఉన్న ఈ పాఠశాల లో గత తెలుగుదేశం ప్రభుత్వ హాయం లో ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి మూడు వైపులా ప్రహరీ నిర్మాణం పూర్తి చేశారన్నారు. ఒక వైపు మాత్రం ఆక్రమణదారులు నుండి భూమి హద్దు సమస్య రావడంతో వెనుకవైపు నిర్మాణం ఆగిపోయిందన్నారు. దానివల్ల భద్రత కరువై పాఠశాల నిర్వహణ కష్టతరమైన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్నారు. వెంటనే స్పందించి ఎమ్మెల్యే ఆదిమూలం ఉన్నతాధికారులకు సమస్యను వివరించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో ప్రహరీ నిర్మాణానికి రూ.38.50 లక్షలు నిధులు మంజూరు చేయించారు. కోరిన వెంటనే ప్రహరీ నిర్మాణానికి రూ.38.50 లక్షలు నిధులు మంజూరు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి, ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. రూ.38.50 లక్షలు నిధులతో ఈ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేయడం తనకు సంతోషంగా ఉందని, విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, డీవై ఈఓ ప్రభాకర్ రాజు, ఎంపిడిఓ మహమ్మద్ రఫీ, ఏంఈఓ యుగంధర్ రాజు, హెచ్. ఎం గిరిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



( మొదటిపేజీ తరువాయి..)

# తిరుపతి ఘటన నా మనసును కలచివేసింది

ముఖ్యమంత్రి వివరించారు.

**జరిగిన సంఘటనపై విచారాన్ని వ్యక్తం చేస్తున్నా...** వైకుంఠ ఏకాదశి.. ద్వాదశి.. రెండు రోజులు పవిత్రమైన రోజులు. అయితే పదిరోజులు చేశారని, ఎందుకు చేశారో తెలీదని, ఆగమ శాస్త్రాలు అనుమతిస్తాయో లేదో తెలీదని ముఖ్యమంత్రి అన్నారు. వేంకటేశ్వర స్వామి వెలసినప్పటి నుంచి ఏ సంప్రదాయాలు పాటిస్తున్నామో ఆ సంప్రదాయాలను ఉల్లంఘించడం కరెక్ట్ కాదనేది నా అభిప్రాయమని తెలిపారు. జరగరాని సంఘటన జరిగినదానికి విచారణను, బాధను, ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అన్ని దేవాలయాలనూ స్ట్రీమ్ లైన్ చేసి ఎక్కడా అపచారమనేది జరక్కుండా అనేక సంస్కరణలు తీసుకొచ్చి.. ప్రసాదాల దగ్గరి నుంచి అన్నింటినీ స్ట్రీమ్‌లైన్ చేస్తున్న సందర్భంలో ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని చాలా స్పష్టంగా చెబుతున్నట్లు తెలిపారు.

**ఘటనపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ...** ఘటనలో ఆరుమంది మరణించారని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షలు తక్షణమే ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని.. వారి కుటుంబ సభ్యులకు కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని.. వీరికి రూ. 5 లక్షలు చొప్పున సాయమందిస్తామని, 33 మందికి గాయాలయ్యాయని వారికి రూ. 2 లక్షలు చొప్పున సాయమందిస్తామని ప్రకటించారు. బాధలో ఉన్నప్పటికీ స్వామివారి దర్శనం చేసుకోవాలనే సంకల్పం వారిలో ఉందని.. దాన్ని నెరవేర్చేందుకు 35 మందికీ శుక్రవారం ప్రత్యేకంగా వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తామని తెలిపారు. వారికి అవసరమైన సహాయసహకారాలు అందిస్తామన్నారు. డీఎస్పీ రమణ కుమార్ బాధ్యత లేకుండా పనిచేశారని, గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డి కూడా జవాబుదారీతనంతో పనిచేయలేదని వెల్లడైందని.. వీరిని సస్పెండ్ చేస్తున్నామని ప్రకటించారు. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ను తక్షణమే బదిలీ చేస్తున్నామని తెలిపారు. ఘటనపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తున్నామని, వాస్తవాలను అధ్యయనం చేసి, ప్రభుత్వానికి రిపోర్టు ఇస్తారన్నారు. మేనేజ్‌మెంట్, ఎగ్జిక్యూటివ్స్.. ఇంకా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని తెలిపారు. బోర్డు సభ్యులతో సహా ప్రతిఒక్కరూ సేవకులమనే భావనతో దేవుని సేవ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పాత్రికేయ సమావేశంలో మంత్రుల బృందం రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, హెూం శాఖామంత్రి అనిత, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, జల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు, టిటిడి ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, పలువురు ఎమ్మెల్యేలు, ఎం ఎల్సిలు, టీటీడీ బోర్డు సభ్యులు తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# చిత్తూరు నగరపాలక సంస్థలో జరిగిన అవినీతిపై కొనసాగుతున్న ముమ్మర దర్యాప్తు...

**- గత కార్పొరేషన్ కమిషనర్‌పై అందిన ఫిర్యాదులో ఇప్పటికే కొన్నిటిని నిజమేనని తీర్మానానికి వచ్చిన ప్రత్యేక బృందం**
**- బినామీ టెండర్ దారులపై చర్యలకు నివేదిక....**
**- రూ.కోట్ల అవినీతి జరిగినట్లు తేల్చే దిశగా మరో మూడు రోజుల దర్యాప్తు...**
**- అవినీతికి పాల్పడిన వారి గుండెల్లో మొదలైన గుబులు...**

**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సొమ్మును అప్పనంగా దోచేసి దాచుకోవడమే ధ్యేయంగా అవినీతికి పాల్పడిన గత ప్రభుత్వ పాలన లోని కొంతమంది వైసీపీకి చెందిన బడా నాయకులు. ప్రభుత్వం మారిన తర్వాత ప్రస్తుత అధికార ప్రభుత్వం చేపడుతున్న దర్యాప్తు లతో వారి గుండెల్లో గుబులు మొదలైంది. వారి అవినీతి అరాచ కాలలో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థలో జరిగిన అవినీతి ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం కన్నెర్ర చేసి నగర పాలక సంస్థలో జరిగిన అవినీతిపై నిగ్గు తేల్చేందుకు పురపాలక శాఖ రీజినల్ డైరెక్టర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ మెరకు రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో చిత్తూరు నగరపాలక సంస్థలో బుధవారం నుండి ఆరోపణలపై ముమ్మర విచారణను విభాగాల వారీగా నిర్వహిస్తున్నారు. బుధవారం గత కమిషనర్ విధులు నిర్వహించిన సుమారు రెండు సంవత్సరాల మూడు నెలలకు సంబంధించి జరిగిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి రికార్డులను నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ విభాగాల అధికారులతో తెప్పించుకుని మరి వారిని విచారించారు. ఈ నేపథ్యంలోనే నేటి దిన పత్రిక సూర్య నందు ప్రచురించిన బినామీ టెండర్లతో నగరపాలక సంస్థకు కోట్ల రూపాయల ఆదాయం నష్టం వాటిల్లింది అన్న వార్తపై గురువారం రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్ ముమ్మర దర్యాప్తును చేపడుతున్నట్లు తెలుస్తోంది పత్రికలో వచ్చిన ఆరోపణలకు సంబంధించి గత 15 సంవత్సరాలుగా నగరపాలక సంస్థ షెడ్డు లోని కోటి రూపాయలకు పైగా విలువచేసే భారీ స్క్రాప్ ను కేవలం 30 లక్షలకు నామమాత్రపు టెండర్ ద్వారా వైకాపాకు చెందిన ఓ చోట నాయకునికి అప్పగించడంపై పూర్తిస్థాయి విచారణ నిమిత్తం టెండర్ నిర్వహించిన తేదీలకు సంబంధించిన రికార్డులను గురువారం ప్రత్యేకంగా పరిశీలించడంతోపాటు చిత్తూరు విజయ డైరీ ప్రారంభ సమయంలో నగరపాలక సంస్థకు సంబంధించిన నిధులను ఖర్చు చేయడానికి గల కారణాలపై విచారణ జరిపినట్లు తెలుస్తోంది. ప్రైవేట్ డైరీ కి సంబంధించి ప్రభుత్వ సొమ్మును ఏ అధికారంతో చెల్లించారు అనే కోణంలో విచారణ కొనసాగుతున్నట్లు తెలియ వచ్చింది. అంతేకాకుండా చిత్తూరు ఫారెస్ట్ సమీపంలోని గంగినేని చెరువులో గత కమిషనర్ హయాంలో గుర్రపు డెక్కలను తొలగించేందుకు ఖర్చుపెట్టిన భారీ నిధులపై కూడా గురువారం రహస్య విచారణ జరిగినట్లు తెలుస్తోంది. ఈ టెండర్ను కూడా వైకాపాకు చెందిన ఆ చోట నాయకుడికి ఇచ్చినట్లు నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. వీటితోపాటు నగరపాలక సంస్థ పరిధిలోని సత్యనారాయణపురం వద్ద గల కమిషనర్ బంగ్లా నందు అనధికారకంగా సిమ్మింగ్ ఫుల్ ఏర్పాటు చేయడంపై వచ్చిన ప్రధాన ఫిర్యాదులపై స్పందించిన ప్రభుత్వం ప్రత్యేకించి దానిని విచారించి నివేదికను ప్రత్యేకంగా అందించాలని దర్యాప్తు బృందానికి ఆదేశించినట్లు తెలుస్తోంది. దీనిపై కూడా రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలోని బృందం అసలు స్విమ్మింగ్ ఫూల్ ఏర్పాటుకు ఎవరి వద్ద అనుమతులు తీసుకున్నారు అందుకు అయిన ఖర్చు ఏ నిధులను వినియోగించారు అనే వాటిపై విచారణను చేస్తున్నట్లు తెలియ వచ్చింది. వీటితోపాటు మరో రెండు రోజులు వందల సంఖ్యలో వచ్చిన ఫిర్యాదులలోని కీలకమైన ఫిర్యాదులపై మరింత లోతుగా విచారణలను చేపట్టినందుకు ప్రత్యేక బృందం రాత్రి 10 గంటల వరకు కూడా నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉండేందుకు వీలుగా నగరపాలక సంస్థ కార్యాలయంలో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన సిబ్బందిని విచారణకు సహకరించామని కోరినట్లు తెలియ వచ్చింది. ఏది ఏమైనా నగరపాలక సంస్థలో గత ప్రభుత్వ హయాంలో కొన్ని కోట్ల రూపాయల అవినీతికి సంబంధించి నిజ నిజాలను మరో రెండు రోజుల దర్యాప్తులో నివేదిక రూపంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన దర్యాప్తు బృందం ప్రభుత్వానికి అందించనున్నది.





## తిరుపతిలో తొక్కిసలాట ఘటన తీవ్ర ఆవేదన కలిగించింది

**- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి - ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల కోసం తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద తొక్కిసలాటలు చోటు చేసుకున్న ఘటనలో ఆరుగురు మృతి చెందారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. భగవంతుడి దర్శనం కోసం వచ్చిన భక్తులు దుర్మరణం పాలవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యారోగ్య శాఖకు సూచనలు ఇచ్చారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మృతులు, క్షతగాత్రుల్లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఉన్నారని తెలిసింది. వారి కుటుంబీకులకు తగిన సమాచారం ఇవ్వడం, సహాయ సహకారాలు అందించడం కోసం



సత్వరమే తగిన ఏర్పాట్లు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు సూచిస్తున్నాను. అదే విధంగా మృతుల కుటుంబాల దగ్గరకు వెళ్ళి పరామర్శించి మనో ధైర్యం ఇచ్చే బాధ్యతలు టీటీడీ పాలక మండలి తీసుకోవాలి ఆయన తెలిపారు.

## ఊరందురు జగనన్న లేఔట్‌లో రెవెన్యూ సదస్సు

**- సుమారు 150 కోట్ల అవినీతి**
**- బియ్యపు మధుసూదన్ రెడ్డిని వదిలే ప్రసక్తే లేదు**
**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం గత ఐదేళ్ల వైయస్సార్ పార్టీ పరిపాలనలో బియ్యపు మధుసూదన్‌రెడ్డి, అతని అనుచరులు అవినీతి మొత్తం బయటకు తీసి సత్వర చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం శ్రీకాళహస్తి మండలం ఊరందరు జగనన్న లేఔట్స్ ప్రాంతంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ఆ ప్రాంత రైతులు, లబ్ధిదారులు, రెవెన్యూ అధికారులు, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జగనన్న లేఔట్స్ కు భూములు ఇచ్చిన రైతుల దగ్గర బలవంతంగా మామూలు వసూళ్లు చేశారని తెలిపారు. భూములు ఇచ్చిన రైతులకు 60 శాతం. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి 40 శాతం ప్రభుత్వ పరిహారం పంచుకున్నారన్నారు. ఈ రకంగా మొత్తం లెక్కలు వేస్తే ఊరందూరు జగనన్న లేఔట్స్ లోని 100 కోట్ల రూపాయలు బియ్యపు మధుసూదన్ రెడ్డి అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. భూములకు గలిగిన రైతులకు ఇవ్వవలసిన సొమ్ములు మొత్తం మాజీ ఎమ్మెల్యే దోచుకున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో డెవలప్మెంట్ చేయకని సుమారు పది కోట్ల రూపాయలు దిగమింగారని తెలిపారు. జగన్ లేఔట్స్ లో రోడ్లు వెయ్యకనే వేసినట్లు నిధులు దుర్వినియోగం చేశారు. జగనన్న హౌసింగ్ లేఔట్ పై విచారణ సదస్సులో ఎమ్మెల్యే బొజ్జల వైసీపీ మాజీ ఎమ్మెల్యే చేసిన అవినీతిని ప్రజలు ముందుంచారు. పట్టాలు ఇచ్చినట్టు చూపించి కబ్జా చేసిన ఫ్లాట్ల వివరాలను నివేదిక రూపంలో అందించాలని అధికారులను ఆదేశించారు. 250 ఎకరాలు రైతులు నుండి భూ సేకరణ చేయగా అందులో 100 కోట్లు మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తీసుకున్నారన్నారు. ఈ జగనన్న లేఔట్‌లో రోడ్డు ఫార్మేషన్‌కు 2 కోట్లు, ఎలక్ట్రిసిటీ కోసం రూ.5కోట్లు వైసిపి నాయకులు పనులు చేయకనే దోచుకున్నారు. కొందరు మహిళలు వచ్చి మాకు పట్టా ఇచ్చారుగాని ఫ్లాట్ చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లేఔట్ పై ఎంక్వయిరీ జరిపించి పూర్తిస్థాయి నివేదిక అందించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు. రెవెన్యూ అధికారులు. హౌసింగ్ డిపార్ట్మెంట్ లబ్ధిదారులు. ప్రజలు. తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.





## అధికారుల నిర్లక్ష్యానికి ఆరుగురు ప్రాణాలు పోవాలా గోవిందా...



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతిలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు శ్రీ వారి భక్తులు మృతి చెందగా 29 మంది భక్తులు తీవ్రగాయాలు పాలైనారు. టిటిడి అధికారులు, పోలీసుల సమన్వయ లేకపోవడం వల్లే జరిగిందని తెలుస్తుంది, పటిష్ట చర్యలు తీసుకోకపోవడమే దీనికి కారణమని భక్తులు భావిస్తున్నారు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల వ్యవహారం చూస్తే ఎన్నో ఏళ్ల నుంచి వైకుంఠ దర్శనానికి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నాము ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అదే విధంగా జరుగుతుందని అహంభావంతో వాళ్లు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుపోవడం ఒక ఎత్తైతే పోలీసు శాఖ ఇదంతా మామూలే కదా అని నిర్లక్ష్యం ధోరణి చూపించారు, ఎన్నడూ లేనివిధంగా టీటీడీ వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల మంజూరుకు తిరుపతిలో భారీగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు విస్తృతంగా ప్రచారం చేయడంతో రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా తిరుపతికి భక్తులు విశేషంగా రావడం జరిగింది, దీంతో కౌంటర్ల వద్ద భక్తుల రద్దీ విపరీతంగా పెరిగడంతో భక్తులను క్రమబద్ధీకరించడంలో పోలీసులు, టీటీడీ అధికారులు పూర్తిగా విఫలం కావడంతో తొక్కిసలాట జరిగింది. ఈనెల 10 ,11, 12 తేదీల మూడు రోజులకు గాను సర్వదర్శనం టోకెన్లు జారీ చేసేందుకు టీటీడీ తిరుపతిలో 8 ప్రాంతాల్లో దాదాపు 90 కౌంటర్లను ఏర్పాటు చేసింది. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తొలి రెండు రోజుల్లోనే భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని వైకుంఠ ద్వార ప్రవేశం చేయాలని ఆత్రుత పడడం సహజంగా జరుగుతుంది, అయితే దానికి తగిన విధంగా అధికారులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించలేదు, ముఖ్యంగా ఆన్లైన్ విధానంలో ముందస్తు రిజర్వేషన్ ద్వారా టోకెన్ల విధానాలు అమలు చేసినప్పటికీ నేరుగా కంపార్ట్మెంట్లలో కూర్చుని ఎటువంటి టోకెన్లు లేకుండా స్వామివారి దర్శనానికి అనుమతించే విధానం చాలా సత్ఫలితాలు ఇచ్చేవి, ఈ విధానాన్ని ఇప్పుడు పాటించకుండా పూర్తిగా టోకెన్ విధానం అమల్లోకి తీసుకువచ్చి టోకెన్లు కలిగిన భక్తులు మాత్రమే తిరుమల కు రావాలని టీటీడీ ప్రకటించడంతోనే అసలు సమస్య ఇక్కడ మొదలైంది. భక్తుల మధ్య గందరగోళం ఏర్పడి టోకెన్లు లేనిదే తిరుమలకు వెళ్లే అవకాశం లేదని ఆపోహపడి పూర్తిగా తిరుపతి కౌంటర్లపై ఆధారపడడంతో కౌంటర్ల వద్ద భక్తుల తాకిడి ఎక్కువై ఇలా తోపులాటలకు దారి తీసింది ,గతంలో ఎన్నడూ లేని విధంగా తొక్కిసలాట జరిగి ఇంతమంది భక్తులు మరణించడం భద్రత వైపల్యంగా భావించాల్సిందే ఇకనైనా టిటిడిలో అందరూ సమన్వయంగా ముందుకు వెళితేనే ఇటువంటి సంఘటనలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చుని భక్తులు భావిస్తున్నారు.

## రీసర్వేపై అవగాహన ర్యాలీ



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలోని రీసర్వే కొరకు పైలట్ గ్రామంగా ఎంపిక కాబడిన లద్ధిగం గ్రామంలో గురువారం రీసర్వే పైన రైతులకు గ్రమ సభ ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం గ్రామం మొత్తం రీసర్వే బ్యానర్ తో ర్యాలీ కూడా జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా డెప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే పలమనేరు కృష్ణమూర్తి, తహసీల్దారు హనుమంతు, లద్దిగం వాటర్ యూజర్స్ అసోసియేషన్ చైర్మన్ రాజారెడ్డి, సర్పంచ్ కృష్ణారెడ్డి డిప్యూటీ తాహశిల్దార్ మాధవి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ భారతి మండల సర్వేయరు గుణశేఖర్, గ్రామం సర్వేయర్ విజయకుమార్, గ్రామ రెవిన్యూ అధికారి శ్రీజ గ్రామ రెవెన్యూ సహాయకులు రెడ్డి రాజా రెడ్డెప్ప పాల్గొన్నారు.

## చౌడగానిపల్లిలో పశువైద్య శిబిరం



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని గడ్డంవారి పల్లి గ్రామపంచాయతీ చౌడగానిపల్లి లో బొవియన్ ఫార్మసూటికల్స్ ఆధ్వర్యం లో ఉచిత పశు వైద్యశిబిరంను నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా దూడలకు నట్టల నివారణ మందులను త్రాగించడం జరిగినది. పశువుల బాహ్యపరాన్న జీవుల నిర్మూలనకై బూటాక్స్ స్పే చేయడం జరిగినది.పశువులలో గర్బకోశ పరీక్షలు జరిపి, చూడినిర్ధారణ, ఎదకు రానిపశువులకు మినరల్ మిక్చర్ మరియు మందులను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో పశువైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్, అనూష, మౌనిక, రామకృష్ణ, బొవియన్ ఫార్మాసూటికల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. తెలుగుతనం ఉట్టిపడేలా రంగవల్లులతో బసవన్నల బొమ్మలతో హరిదాసు వేషధారణలతో గొబ్బెమ్మల ఏర్పాటుతో చిన్నపిల్లలు ముద్దుగులుపే గొబ్బెమ్మ పాటలను పాడుతూ, లయబద్ధంగా ఆడడం జరిగింది. తెలుగుతనం ఉట్టిపడేలా, మన సంస్కృతి సాంప్రదాయాలు వెల్లివిరిచేలా నిర్వహించ బడిన ఈ కార్యక్రమం అందరికీ ఆనందాన్ని కలిగించింది. ఎంతో ఉత్సాహంగా జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిరం అధ్యక్షులు ప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోశయ్య, బిజెపి నాయకులు రామిశెట్టి రాజశేఖర్, యువరాజు, కుమార్ రాజు, మధు టిడిపి మండల అధ్యక్షులు చంగల్ రాయల్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు రవి యాదవ్ జనార్ధన్ రాజు, త్యాగరాజు, జగన్నాథం పాఠశాల సిబ్బంది శిరీష, ఉషా తదితరులు పాల్గొన్నారు.



## పూజ గాని పల్లి నందు గోకులం షెడ్డు ఆవిష్కరణ

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పూజ గాని పల్లి నందు ఈరోజు గోకులం షెడ్డు ఆవిష్కరణ జరుగుతుందని జనసేన మండల అధ్యక్షుడు విరుపాక్షి తెలిపారు ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన గోకులం షెడ్డు నిర్మాణ పథకంలో భాగంగా శుక్రవారం నాడు ఉదయం 10.30 నిమిషాలకు మండలం లోనిమోదుగుల పల్లి పంచాయితి, పూజగని పల్లే నందు నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డు ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా ఉన్నతధికారులు, మండల అధికారులు విచ్చేస్తున్నారని ఈ కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

## ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ నివారణ సాధ్యం

**– పిచ్చాటూరు వైద్యాధికారి డాక్టర్ హమీద్**



**పుత్తూరు, (పిచ్చాటూరు) మేజర్‌న్యూస్:** ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే తగిన చికిత్స అందించడం ద్వారా నివారించవచ్చని పిచ్చాటూరు వైద్యాధికారి డాక్టర్ హమీద్ తెలిపారు. ప్రతి ఒక్కరూ పింక్ బస్సుల్లో ఉచితంగా స్క్రీనింగ్ చేయించుకోవాలని కోరారు. స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో గురువారం పిచ్చాటూరు పిహెచ్ సి పరిధిలోని కారూరు గ్రామ సచివాలయం, గోవర్ధనగిరిలోని విలేజ్ హెల్త్ సెంటర్ లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు బిపి, షుగర్ పరీక్షలతోపాటు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ శిబిరాల్లో మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కాగా, జనవరి 10న షంషేర్ బాదూర్ పేట, పులికుంద్రం, జనవరి 16న వెంగళత్తూరు, రామాపురంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ పద్మావతి, సర్పంచులు శివకృష్ణమ నాయుడు, నారాయణమ్మ, పంచాయతీ కార్యదర్శి శాంతి, ఎంల్ హెచ్ పిలు కె.రాజ్ కమల్, ఎ.సాయికుమార్, ఏఎన్ఎంలు పుష్పలత, ఉష, స్థానిక వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయశ్రీ



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజిక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ ' ఎన్. విజయ శ్రీ, చేతుల మీదుగా సూళ్లూరుపేట క్యాంపస్ లో నేటి సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సూర్య దినపత్రిక యాజమాన్యానికి నియోజిక వర్గంలో ఉన్న విలేకర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గంలో ఉన్న విలేకర్లు ప్రజా సమస్యలను మా దృష్టికి తీసుకు వచ్చిన ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అంతే కాకుండా మండల స్థాయి అధికారుల దృష్టికి పోయే విదంగా చూడాలన్నారు. అప్పటికి ప్రజలకు న్యాయం జరగపోతే పత్రికల ద్వారా తెలియ చేయలాన్నారు. విలేకర్లు ఇటు ప్రజలకు, అధికారులకు వారది లాంటి వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, బిజెపి పట్టణ అధ్యక్షుడు అత్తిరాల కిరణ్, ఎజి. కిషోర్, రామూర్తి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతం లోని లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ వారి అద్వర్యం లో గురువారం స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం 2025) వేడుకల ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు, సూళ్లూరుపేట లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు, అలాగే తడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా వ్యాసరచన పోటీలు నిర్వహించి అక్కడ కూడా విజేతలైన విద్యార్థులకు లయన్స్ క్లబ్ తరుపున బహుమతులు అందించడం జరిగింది, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఆది శేషారెడ్డి, అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణ రావు, ట్రెజరర్ అప్పారావు పర్యవేక్షణలో ఈ జాతీయ యువజనోత్సవాలను నిర్వహించడం జరిగింది.

# వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

**– సూర్య దినపత్రిక కథనంపై విద్యాశాఖ అధికారులను నిలదీసిన వీరప్పల్లి ఎంపీటీసీ**

**పెద్దపంజాణి మేజర్‌న్యూస్:** మండల సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ రెడ్డెప్ప అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మండల విద్యా శాఖ పనితీరుపై వాడీ వేడిగా చర్చ జరిగింది. వీరప్పల్లి ఎంపీటీసీ కెలవాతి సుబ్రమణ్యం మండల విద్యా శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపంజాణి మండల విద్యాశాఖలో చాలా సమస్యలు ఉన్న వాటిని పక్కన పెట్టి ఉపాధ్యాయ సంఘాల మధ్య చిచ్చుపెట్టేలా మండల విద్యాశాఖ అధికారులు తమ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల విద్యార్థులు చదువులో వెనుకబడుతున్నారని దీనిపై వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించాలన్నారు. మండలంలో విద్యాశాఖ అధికారుల పనితీరుపై సూర్యదినపత్రికలో వార్త కథనం రావడాన్ని ముఖ్యంగా ఆయన ప్రస్తావించారు. వీరప్పల్లిలో నాడు నేడు పనులలో నిధులు దుర్వినియోగం అయ్యాయని వీటి పై ఎలాంటి చర్యలు తీసుకున్నారని విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు. మండలంలోని డ్వాక్రా గ్రూపులు చాలా డిఫాల్ట్ లో ఉన్నాయని వాటిని కూడా సంబంధిత అధికారులు స్పందించి ఆక్టివ్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని కూడా వీరప్పల్లి ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం అధికారులను కోరారు. వీటిపై స్పందించిన విద్యాశాఖ అధికారులు సమస్యను ఇప్పుడే మా దృష్టికి వచ్చిందని వీటిపై ఉన్నతాధికారులకు నివేదించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, ఎంపీడీవో బాలాజీ, ఇఓపిఆర్డి, పెద్దపంజని మండల ఎంఈఓ 1 ఎంఈఓ 2, మిగతా అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



**సూర్య దినపత్రిక వార్తకు స్పందన:** మండల సర్వసభ్య సమావేశంలో " పెద్దపంజాణి మండలంలో ఆ ఇద్దరు ఎంఈవో లే డీఈవోలు" అనే శీర్షికతో వచ్చిన వార్తను ప్లకార్డుగా ప్రదర్శించి విద్యాశాఖ అధికారులను పెద్దపంజాణి మండలం వీరపల్లి ఎంపీటీసీ కెలవాతి సుబ్రహ్మణ్యం ప్రశ్నించడం జరిగింది.

## భక్తుల మృతిపై న్యాయ విచారణ చేపట్టాలి : కామిరెడ్డి

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** తిరుపతి పట్టణంలోని తిరుమల దర్శనం టిక్కెట్లు జారీ చేసే కేంద్రం వద్ద తొక్కిసలాటలో భక్తులు మృతి చెందిన ఘటన పై న్యాయ విచారణ చేపట్టాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వైకుంఠ దర్శనం కోసం తిరుపతిలో టోకన్లు జారీ చేస్తున్న కేంద్రం వద్ద తొక్కిసలాటలో భక్తులు మృతి చెందడం పై వారు తీవ్రమైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ఏకాదశి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఇలా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమన్నారు.ఈ ఘాతుకానికి టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగమే బాధ్యత వహించాలని తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పోటీపడి వస్తారని అంచనా వున్నా, దానికి తగిన ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ విషాదకర ఘటన జరిగిందన్నారు.దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చనిపోయిన వారి కుటుంబాలు కోటి రూపాయలు చొప్పున ఆసుపత్రిలో ఉన్నవారికి మెరుగైన చికిత్స, ఆర్థిక సహాయం ప్రకటించాలన్నారు. మొత్తం ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, చిల్లకూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి,వైసీపీ నాయకులు కరుణం రఘు నాయుడు,ఎల్లు మోహన్, గంజి దయా కృష్ణా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## వ్యవస్థాపక మనస్తత్వంతో ఆర్థికంగా స్వావలంబన

**కుప్పం, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని కుప్పం మండలం టి.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు కోరారు. టి.సదుమూరు ఉన్నత పాఠశాలలో వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి విద్యార్థి రేపటి భవిష్యత్తు కోసం వ్యవస్థాపక మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు.21 వ శతాబ్దపు జీవన నైపుణ్యాలను మరియు సాంకేతిక విధానాలను పెంపొందించుకుని సమాజంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు.ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచి వ్యవస్థాపక స్థాయిని దశలవారీగా పెంపొందించుకొని సామాజికంగా ఆర్థికంగా ఉన్నత స్థానాన్ని సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకత మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం కో.ఆర్డినేటర్ వెంకటరమణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** అక్షర సత్యాలతో,నిత్య నూతన విశ్లేషణాత్మక,పరిశోదాన్మక,సమగ్ర కథనాలను,పాఠకాలోకానికి వేకువ జామునే అందిస్తూ,పత్రిక పోటీ రంగంలో దూసుకుపోతు,అశేష ప్రజాదరణ పొంది,పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొంది దినదినాభివృద్ధి చెందిన నేటి దినపత్రిక సూర్య 2025 వ క్యాలెండరు ను ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి గురువారం వైసీపీ కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, చిల్లకూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి, వైసీపీ నాయకులు కరుణం రఘు నాయుడు, ఎల్లు మోహన్, గంజి దయా కృష్ణా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండలం ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.దినేష్ కుమార్ నాయక్ ఆద్వర్యంలో "ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గర్భవతులందరికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరీ గర్భవతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు ప్రతినెల వైద్య పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు, చేసుకోవాలని అంగన్వాడి కేంద్రం నుంచి పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు ప్రతి గర్భవతి చేసుకోవాలి కోరారు.108 కానుపు కు వినియోగించుకోవాలి, 104 బండి మీ గ్రామాలకు వచ్చినప్పుడు డాక్టర్ దగ్గర వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ కాంతమ్మ,సూపర్వైజర్ పంకజ,ఎం ఎల్ హెచ్ పీ సాయిపూజిత, అరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్మశానంలో ఆక్రమణలు తొలగింపు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని లద్దిగంలో శ్మశానం ఆక్రమణకు గురైనట్లు రెవిన్యూ సద స్సులో వచ్చిన పిర్యాదు మేరకు గురువారం తహ శీల్దార్ హనుమంతు, డిప్యూటీ తాహాశిల్దార్ మా ధవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భారతి, మండల సర్వే యర్ గుణశేఖర్, గ్రామరెవెన్యూ అధికారిణి శ్రీజ, సర్వేయర్ చంద్ర శేఖర్, గ్రామస్తులు అందరు కలసి శ్మశాన వాటిక సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించడం జరిగింది.స్మశాన వాటిక ఆక్రమణను తొలగించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం- వ్యక్తి అరెస్ట్



**పెద్దపంజాణి మేజర్‌న్యూస్:** మండలం రాజుపల్లి వద్ద కర్ణాటక మధ్యాన్ని కలిగిన ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి ద్విచక్ర వాహనం తో సహా కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు పెద్దపంజాణి ఎస్ఐ సహదేవి తెలిపారు. గురువారం మండలంలోని రాజుపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అప్పనపల్లి గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డిని వ్యక్తి 92 కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లను తన ద్విచక్ర వాహనంలో తీసుకుని వస్తుండగా డిసెక్ట వాహనంతో సహా అతనిని అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మాధవ రెడ్డి అనే వ్యక్తి పరారైనట్లు ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై సహదేవి తెలిపారు.

# కోడి పంద్యాలు, జల్లికట్టు నిర్వహిస్తే కఠిన చర్యలు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్‌లో పాకాల సిఐ యం.సుదర్శన్ ప్రసాద్ గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకాల సిఐ యం.సుదర్శన్ ప్రసాద్ మాట్లాడుతూ మండల ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా కోడి పంద్యాలు, జల్లికట్టు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినారు. గతంలో నిర్వహించిన వారిని ముందస్తుగా బైండోవర్ చేసి కోర్టులో హాజరు పరుస్తామని పేర్కొన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని,ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.పేకాట ఆడుతున్న,అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని చెప్పారు.సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారు అని పేర్కొన్నారు.

# శ్రీవారి భక్తుల మృతి బాధాకరం

**- బాధితులకు రాష్ట ప్రభుత్వం అండగా ఉంటుంది**
**- టిడిపి రాష్ట అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్ :** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని వైకుంఠ ఏకాదశి నాడు దర్శనం చేసుకోవడం కోసం తిరుపతిలో టీటీడీ దేవస్థానం టికెట్ల ఇవ్వడం కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లలో జరిగిన తొక్కిసిలాటలో స్వామి వారి భక్తులు మృతి చెందడం అత్యంత బాధాకర సంఘటన అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల పేర్కొన్నారు. గురువారం చిత్తూరు నగరం లోని స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకుంఠ ద్వారం ద్వారా శ్రీవారిని దర్శనం చేసుకోవడం కోసం అందజేస్తున్న టిక్కెట్ల క్యూలైన్లలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను, గాయపడిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయాన బాధితులను పరామర్శించారని, బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారని, జరిగిన సంఘటనపై తితిదే చైర్మన్ బి ఆర్ నాయుడుతో మాట్లాడారని అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి సంఘటనకు గల కారణాలను ఆరా తీయడంతోపాటు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారన్నారు. ప్రతిపక్ష నాయకులు దురదృష్టకర సంఘటనలను రాజకీయం చేయకుండా మానవతా దృక్పథంతో స్పందించాలని అన్నారు.

# వెల్ఫేర్ ఉద్యోగిని సాంఘిక సంక్షేమ శాఖకు సరెండర్



**రేణిగుంట, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో నాలుగో గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ ఉద్యోగి ఎన్.విజయలక్ష్మిని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి, శ్రీకాళహస్తికి, డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారికి, జివిస్, డబల్యూయస్ అధికారులకు సరెండర్ చేసిన రేణిగుంట ఎంపీడీవో విష్ణు చిరంజీవి. అనంతరం ఆ ఉద్యోగపై విశాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు కోరారు. సూర్య దినపత్రికలో వచ్చిన "విధులకు హాజరు కావడంలో అంతా నా ఇష్టం కథనం ప్రచురితమైనది ఇదివరకే వివిధమే." ఇందుకు సంబంధించి మండల అధికారులు నోటీసులు అందించినప్పటికీ విధుల్లో ఉద్యోగి సరైన పనితీరు కనపరుచలేదని మరియు పరిపాలన పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారు. దురదృష్టవశాత్తు, ఆమె వైఖరి మారలేదు మరియు ఆమెపై ప్రతికూల వార్తల క్లిప్పింగ్‌లు కూడా తరచూ వస్తున్నాయని. కనుక ఉన్నతాధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా రేణిగుంట ఎంపీడీవో విష్ణు చిరంజీవి వివరణ త్వరగా వెల్ఫేర్ ఉద్యోగిని ఉన్నతాధికారులకు సరదాగా చేయడం నిజమేనని గతంలో వచ్చిన ఆరోపణకు సంబంధించి పలు సచివాలయంలో బదిలీ చేసినప్పటికీ హాయ్ ఆ ప్రాంతాల్లో తన విధుల్లో పేలవమైన పనితీరును కనబరిచన కారణంగా ఉన్నతాధికారులకు సరెండర్ చేశామని తెలిపారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి...

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మహిళలు పారిశ్రామిక వెత్తలుగా డిఆర్డిఏ పిడి శోభన్ బాబు అన్నారు. గురువారం రామచంద్రపురం మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో డ్వాక్రా మహిళలకు 10 కోట్ల రుణాలు చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు మహిళలు అని కొనియాడారు. మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ వన జాక్షి, ఎంపీడీవో ఇందిరా, ఏటీఎం గురుమూర్తి, ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, మండల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, రావిల్ల గిరిబాబు, కోటేశ్వర్ రెడ్డి, సోము రాయల్, జనార్దన్ నాయుడు, నీలకంఠ చౌదరి, ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు : ప్రిన్సిపాల్ జయంతి

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు అని కేశవరెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ జయంతి పేర్కొన్నారు. గురువారం నూతన సంవత్సర సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని పాఠశాలలో సంక్రాంతి వేడుకలను విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినాల సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, నృత్య, ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన 8వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను ప్రకటించారు అందులో పాల్గొన్న విద్యార్థిని లను ప్రిన్సిపాల్ జయంతి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేసుకునే విధంగా పూర్వకాలం నుండి పండుగలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. సంక్రాంతి పండుగ లే కాకుండా క్రిస్మస్ రంజాన్ లాంటి పండుగలు సైతం వారి వారి సంప్రదాయాలకు ప్రతీక లుగా ఉన్నాయి అన్నారు. సంక్రాంతి పండుగలను ప్రపంచవ్యాప్తంగా అందరూ ఘనముగా జరుపుకుంటారని అన్నారు. ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత సంతరించి ఉంటుందని ఆ మేరకు ఆ పండుగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారమని ఆమె తెలిపారు. ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకునే పండుగలలో సంక్రాంతి పండుగ అత్యంత ప్రధానమైనదని అందరూ ఈ పండుగలను సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హరిత, పాఠశాల సీనియర్ అధ్యాపకులు కిరణ్, కిషోర్, శ్రీకాంత్, నజీర్ భాష, శాంత కుమార్, సతీష్, గిరిజ, పద్మావతి లతోపాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నీటి సమస్యకు పరిష్కారం



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని మోడల్ స్కూల్ నందు చాలా కాలంగా విద్యార్థులు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలుసుకున్న మండల టిడిపి నాయకులు ,అధ్యక్షులు బాబు నాయుడు గురువారం నాడు మోడల్ స్కూల్ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు నిత్యవసరాలకు ఉపయోగపడే తాగునీటి అవసరాలు తీర్చే దిశగా శాశ్వతంగా తిరిగి ఈ సమస్య పునరావృతం కాకుండా బోర్ వేయించడం జరిగిందన్నారు. కేవలం బోరు వేయించడమే కాకుండా అందుకు సంబంధించిన విద్యుత్, మోటారు వంటి వాటిని కూడా అందించామని తద్వారా వెంట వెంటనే పనులు జరగడంతో విద్యార్థులకు నీటి సమస్య పరిష్కరించమన్నారు. తమ విన్నపాన్ని మన్నించి అడిగిన వెంటనే సమస్యను పరిష్కరించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బాబు నాయుడు కు పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు హేమాంబర్ గౌడ్, సర్పంచ్ గోపాల్, రామచంద్ర, సుబ్బు, ఎన్డీఏ కూటమినేతలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ:25లక్షలు నష్టపరిహారం

**సంఘటన పై పూర్తి విచారణ తర్వాత కఠిన చర్యలు తీసుకుంటాం**

**మంత్రుల బృందం**



**తిరుపతి బ్యూరో/రూరల్, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి దర్శనం టోకన్ ఇచ్చు కేంద్రం వద్ద బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన మృతుల కుటుంబాలను పరామర్శించడానికి వారికి భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందం రావడం జరిగిందని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర మంత్రులు ప్రకటించారు. గురువారం





ఉదయం రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనిత, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని జాయింట్ కలెక్టర్‌తో కలసి రుయా ఆసుపత్రి మార్చురి నందు ఉన్న



మృతులను పరిశీలించి వారి కుటుంబాలను ఓదార్చి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియా తో మంత్రులు మాట్లాడుతూ ఏకాదశి దర్శనం టోకన్ ఇచ్చు ప్రదేశం వద్ద తొక్కిసలాటలో మృతిచెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. వైకుంఠ ఏకాదశి దర్శనం టికెట్లు పొందే ప్రతి చోట సీసీ కెమెరాలు ఉన్నాయని వాటిని పరిశీలించి ఈ సంఘటనపై పూర్తి విచారణ చేసిన తర్వాత సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతిచెందిన వారి కుటుంబానికి రూ.25 లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. తిరుపతి లో జరిగిన సంఘటన తెలిసినన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులను తిరుపతికి పంపడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని, ఇకపై ఇలాంటి సంఘటన జరగకుండా తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మృతిచెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, మృతులు తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన వారని, వారి మృతదేహాలను ప్రత్యేక





వాహనం ద్వారా ఒక అధికారిని పంపించి వారి స్వగ్రామాలకు చేర్చడం జరుగుతుందన్నారు.





# క్యూలైన్లు, ఏర్పాట్లను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులు





**తిరుపతి బ్యూరో/రూరల్, మేజర్‌న్యూస్:**

తిరుపతి తొక్కిసలాట ఘటన జరిగిన బైరాగి పట్టెడలోని ఎంజీఎం ఉన్నత పాఠశాల వైకుంఠ ఏకాదశి టోకెన్లు జారీ కేంద్రానికి పక్కన ఉన్న మునిసిపల్ పార్క్, సదరు స్కూల్ నకు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాద ఘటనపై పరిశీలిస్తూ అధికారులతో పలు వివరాలు తెలుసుకుంటున్న ముఖ్యమంత్రి క్యూలైన్లు, ఏర్పాట్లను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి మంత్రులు రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, హెూం మినిస్టర్ అనిత, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌యాదవ్, టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు, టీటీడీ ఈఓ శ్యామలరావు, డీఐజీ షిమోషి బాజ్పాయ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ జేఈఓ గౌతమి, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.







# ఇది వేద భూమి.. తిరుపతి శ్రీరామ రథయాత్రకు వస్తా

**నేపాల్ కేంద్ర మాజీ మంత్రి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

భారత భూమి ఒక వేద భూమిని, ఈ పుణ్య భూమిలో జన్మించడం మహాభాగ్యమని నేపాల్ కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత పార్లమెంటు సభ్యులు అనితాదేవిసాహూ పేర్కొన్నారు. శ్రీశైలంలో జరిగిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆర్ హెచ్ విఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా తిరుపతికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ పనపాకం వేణుగోపాల్ కు నియామక పత్రాన్ని మహారాష్ట్రకు చెందిన జగద్గురు సామ్రాట్ కల్కి, ఢిల్లీకి చెందిన హఠయోగి సాహిల్‌నాథ్ మహారాజ్, మంగేష్ భాగవత్ ఆర్ హెచ్ వి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుకుమార్ రాజు చేతుల మీదుగా అందజేశారు. అలాగే తిరుపతి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా హేమలత, రుద్రరాజు శ్రీదేవి రాజు, సిరిగిరి శంకర్ రాజులకు కూడా నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో తిరుపతి నుంచి అయోధ్య వరకు కొనసాగే శ్రీరామ రథయాత్రకు తాము తప్పకుండా వస్తామన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతి నుంచి సాగే రథయాత్ర అతి పవిత్రమైనదని పేర్కొన్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మిక భావాలు, హిందూ భావజాలాలు విశ్వ వ్యాప్తి చెందుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రిటైర్డ్ టిటిడి డిప్యూటీ ఈవో రామస్వామి, రిటైర్డ్ డాక్టర్ రఘునాథరెడ్డి, సుందర కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# రాష్ట్రస్థాయి హాకీ చాంప్ పోటీలకు కుప్పం నారాయణ పాఠశాల విద్యార్థులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు చిత్తూరు నందు జరిగిన సబ్ జూనియర్ హాకీ చాంప్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు నారాయణ పాఠశాల డీజీఎం కొండల రావు, ఏజీఎం ఫణి కుమార్ లు తెలిపారు. ఇందులో 8వ తరగతి చదువుతున్న మధు కిషోర్, ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులు గౌతమ్ అండర్ - 14 విభాగంలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హాకీ చాంప్ పోటీలకు ఎంపికైనట్లు పిఈటి మాస్టర్ విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను నారాయణ పాఠశాల డిజిఎం కొండలరావు చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల ఏజీఎం ఫణికమార్, ఆర్ ఐ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, జోనల్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఏజీఎం బాలకృష్ణ, ఏ ఓ నరేష్, ఏ.డీ ప్రదీప్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వైభవంగా ఏ.వి.ఆర్ స్కూలులో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** సంక్రాంతి ముందస్తు వేడుకలు అప్పుడే మొదలయ్యాయి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో సంబురంగా సాగుతున్నాయి. గురువారం పట్టణంలోని ఏ.వి.ఆర్ పాఠశాలలో వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించడం జరిగిందనీ ప్రిన్సిపాల్ గాయత్రి తెలిపారు. మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను గురించి ప్రిన్సిపాల్ గాయత్రి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తిలు పిల్లలకు చక్కగా వివరించారు. పిల్లలు వివిధ వేషధారణలతో వచ్చి అందరిని అలరించారు. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, పిండి వంటల తయారీ, వ్యవసాయ పనులు బొమ్మల కొలువులతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ లో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు చిత్తూర్ ఎంపీ జన్మదిన సందర్భంగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి జనార్ధన్ రాజు, భద్రరాజు, త్యాగరాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మండలానికి ఎంపీ నిధులతో చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నట్రాజ్, వాసుదేవ రెడ్డి, దామోదరం, రవి యాదవ్ ,వాసుదేవా రెడ్డి, నోషాద్, జగన్నాథం, రాంబాబు రెడ్డి, చంగల్ రాయులు, వెంకట కృష్ణ యాదవ్, బిజెపి నాయకులు యువరాజు, రాజశేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** సంక్రాంతి పండుగ మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని డైట్ ప్రధాన చాలు డాక్టర్ శేఖర్ అన్నారు. కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యశిక్షణ సంస్థ డైట్ లో హాలో ముందస్తు ముందస్తు సంక్రాంతి పండుగను చాత్రోపాధ్యాయులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శేఖర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. డైట్ లో కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలు చాత్రోపాధ్యాయులు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఛాత్రోపాధ్యాయులు కళాశాల ఆవరణంలో ముగ్గులు అందంగా తీర్చిదిద్దారు. ఛాత్రోపాధ్యాయులు పొంగలిపెట్టి దేవత మూర్తులకు నైవేద్యం సంప్రదించారు. భోగి మంటలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. ముందస్తు సంక్రాంతి సందర్భంగా ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆలరించాయి కార్యక్రమంలో అధ్యాపకులు చంగల్ రాజు, దేవ ప్రసాద్ ,రెడ్డి వెంకటరమణ, నాగరాజు నాయక్, శ్రీనివా సులు, ప్రభాకర్, మహమ్మద్ రఫీ, నిర్మల, సునీత, అనిత, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

# బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో విద్యుత్ స్తంభం తొలగింపు

రేణిగుంట, మేజర్ న్యూస్: రేణిగుంట గ్రామ పంచాయతీలోని జ్యోతి నగర్ వాసుల రోడ్డు కష్టంకి ముగింపు పలికిన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం అనుగుణంగా ఎన్నో ఏళ్లుగా రోడ్డుకి అడ్డంగా ప్రజలకు కష్టాలు సంబంధించి పాత ఎలక్ట్రికల్ ఫుల్ తొలగించి నూతన ఎలక్ట్రికల్ పోల్ నిర్మించారు. నిత్యం రాకపోకలు సాగించే రోడ్డుపై దారికి అడ్డంగా ఉన్న ప్రజలకు ఇబ్బందికరంగా.... అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఏఈ పుణ్యకోటి ఆధ్వర్యంలో తొలగించారు. ఈ కార్యక్రమంలో, తెదేపా నాయకులు రేణిగుంట పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషా, మేరీ,బాబు, కన్నా రెడ్డి, దినేష్, చైతన్య, కొరియర్ రవి,తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన హాకింగ్స్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోని హాకింగ్స్ విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. ఉపాధ్యాయులు భోగి మంటల పరమార్థాన్ని వివరించారు. సంబరాల్లో భాగంగా విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు, ఉట్టి కొట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే పాఠశాల విద్యేతర కార్యక్రమాలైన సైకిల్ ర్యాలీ, ఇంటర్ హౌస్ క్విజ్ కాంపిటీషన్, స్పెల్ వెల్ అండ్ స్పెల్ బి, వక్తృత్వ పోటీల విజేతలకు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హఫీజ్ మాట్లాడుతూ సంక్రాంతి విద్యార్థుల జీవితాల్లో సరికొత్త వెలుగులు విరజిమ్మాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు గాలిపటంలోని దారం వంటి వారని, తల్లిదండ్రులు లేని జీవితం తెగిన గాలిపటం వంటిదని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని, మంచి విజయాలను సొంతం చేసుకొని తల్లిదండ్రులకు బహుమతిగా ఇవ్వాలని ఈ సందర్భంగా విద్యార్థులకు హితువు పలికారు. పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు పాఠశాల డైరెక్టర్ రఫీక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంక్రాంతి సెలవులను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోఆర్డినేటర్ నదియా కోరారు. అలాగే బైరెడ్డిపల్లిలో జరిగిన జిల్లాస్థాయి పాటల పోటీల్లో విజేతలుగా నిలిచిన హాకింగ్స్ విద్యార్థులను, సంగీత ఉపాధ్యాయురాలు కుమారి వీణను చైర్మన్ హఫీజ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





# అట్టహాసంగా జై బాపూజీ జై భీమ్, జై సంవిధాన్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్. కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ శాంతి దూతగా పిలవబడుతున్న మహాత్మాని చులకన చేస్తూ చేస్తున్నటువంటి కార్యక్రమాలను. భారత రాజ్యాంగాన్ని అబాసు పాలు చేసే విధంగా నడుచుకుంటున్న ఈ ప్రభుత్వం తీరును తీవ్రంగా ఖండించారు, బాల గురవం బాబు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెనువెంటనే అంబేద్కర్‌ని క్షమాపణలు చెబుతూ రాజీనామా చేయాలని కోరారు, ఇటువంటి హేయమైన చర్యలు తీసుకున్నటువంటి ఈ ప్రభుత్వాన్ని ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్. అనే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా నేడు స్థానిక బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి రాబోవు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి నాంది పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఇంచార్జ్ హరి, జిల్లా నాయకులు దాసరి రత్నం, అర్జున గురుమూర్తి, శబరి రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కళిందర్, శ్రీకాళహస్తి పట్టణ నాయకులు కరీముల్లా, ఆంటోనీ,చందు, ముబారక్, ఖాదర్ భాషా, అరుణ్, నాగరాజు, దేవా, చిరంజీవి, శంకర్, మాస్, శ్రీకాళహస్తి మండల నాయకులు నవీన్, శశి, లోకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం అంటే అంత చులకనా?

**- దరఖాస్తు చేసి యాభై రోజులైనా సమాచారం ఇవ్వని తాహశిల్దార్**



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశంలో ఆ సంస్థ అధ్యక్షురాలు ఉత్తరాది గీత మాట్లాడుతూ చిత్తూరు జిల్లా,పెద్దపంజాణి మండలం,తాహశిల్దార్ కార్యాలయానికి రెండు భూ సమస్యల పైన సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ(కార్డ్స్) స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ సమాచార హక్కు చట్టం 2005 ధరఖాస్తు ను నవంబర్ 21 2024 న ధరఖాస్తు చేసియున్నాడు. అందులో గల సారాంశం ఏమిటంటే పెద్దపంజాణి మండలం,రెవిన్యూ దాఖలా సర్వే నెంబర్ 466/1 నందు 3.78 ఎకరాలు మహబూబ్ బీ పేరున కలదు. సదరు భూమిని ఎటువంటి డి.ఫాం పట్టా రద్దుపరచకుండా బషీరాబీ పేరున పట్టా ఇచ్చియున్నారు. అంతే కాకుండా పెద్దపంజాణి మండలం,బట్టందొడ్డి రెవిన్యూ ధాఖలా సర్వేనెంబర్ 500/2బి నందు 4.28ఎకరాలు బసాపురంకు చెందిన భజంత్రి జమున పేరున 2000వ సంవత్సరంలో డి.ఫాం పట్టా ఇచ్చియున్నారు. సదరు భూమిని భజంత్రి జమున 2012 వ సంవత్సరం లో చౌడేపల్లికి చెందిన ఉత్తరాది హరిప్రసాద్ భార్య ఉత్తరాది గీతకు శాస్వత విక్రయం చేసియున్నారు. సదరు భూమిని వాళ్ళే సాగుచేసుకుంటుంటే శ్రీరామాపురం కు చెందిన కురబ వెంకట్రమణ కు 2018 లో కొనుగోలు చేశాడని,2013 లో ఏవిధముగా అనుభవ దృవీకరణ పత్రం ఇస్తారని సమాచారం అడిగితే అవినీతి ఆరోపణలు భయటపడుతాయని సమాచారం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, ఇటువంటి అధికారులను శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు ఉత్తరాదిగీత డిమాండ్ చేశారు.

# డైట్ ప్రిన్సిపాల్ చే ఆపస్ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** జాతీయ భావజాలంతో పనిచేస్తున్న జాతీయవాద సంస్థ ఆయన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ ప్రత్యేకంగా రూపొందించిన డైరీ మరియు క్యాలెండర్లను రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ ఆధ్వర్యంలో జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి శేఖర్ డైట్ కళాశాల సిబ్బంది, తదితర ఉపాధ్యాయులతో, డైట్ బోధనేతార సిబ్బంది తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రూపొందించిన డైరీ పారిశ్రామికవేత్త, సమాజ హితం దేశ హితం కోసం పాటుపడిన రతన్ టాటా చిత్రపటంతో రూపొందించడం, మహిళా శక్తిని తెలియజేసేలా నారి శక్తి పేరుతో గొప్ప మహిళ మణుల ఫోటోలతో ముద్రించడం గర్వనీయమని, క్యాలెండర్ లో కూడా గురువు యొక్క విశిష్టతను తెలిపేలా గురుదేవోభవ పేరుతో ముద్రించడం ఆనందదాయకమని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నిరంతరం విద్యారంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ ఉన్నదని, ఉపాధ్యాయులకు అన్ని రకాల ప్రమోషన్ల సాధనకు పోరాటం చేస్తామని, ఆర్థిక బకాయిల విడుదలకు కృషి చేస్తామని, ఉపాధ్యాయులకు బోధ నేతర పనులేమీ లేకుండా బోధనకే పరిమితం అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల అధ్యాపక బృందం నాగరాజు నాయక్, రెడ్డి వెంకటరమణ, చంగల్రాజు, శ్రీనివాసులు రెడ్డి, ప్రభాకర్ రాజు, దేవ ప్రసాద్, సునీత, నిర్మల, అనిత, బోధ నేతర సిబ్బంది కృపావతి, ఇలంగోవన్, శ్రీనివాసులు, ప్రసాద్, మదన్,శివ ,వనజ తదితరులు పాల్గొన్నారు.





## మిట్టూరు గ్రామానికి అన్ని విధాల అభివృద్ధి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మిట్టూరు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని డిఆర్డిఏ పిడి శోభన్ బాబు అన్నారు. గురువారం 40 లక్షల రూపాయల నిధులతో రామచంద్రపురం ప్రధాన రహదారి నుంచి మిట్టూరు గ్రామం వరకు సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి,ఊ రాయల చెరువు చైర్మన్ అర్జున్ నాయుడు, రావిళ్ళ గిరిబాబు, కోటేశ్వర్ రెడ్డి, సిద్దయ్య యాదవ్, సోము రాయల్, జగదీష్ నాయుడు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాలుడికి ఆర్థిక సహాయ ఏఐఎస్ఎఫ్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ నవరత్నాల కాలనిలో నివసరం ఉంటున పర్వీన్, దిలీప్ ల కుమారుడు రెహమాన్ వయసూ 6 సంవత్సరాలు బ్లడ్ క్యాన్సర్ తో చికిత్స పొద్దుతుందంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య శ్రీకాళహస్తిని ఆశ్రయించగా విద్యార్థుల చేతుల మీదగా కొంత నగదును సహాయం చేయడం జరిగింది కార్యక్రమానికి ఆక్స్ఫర్డ్ అధినేత మధు సార్ కూడా సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విషయం తెలియగానే ఈ కార్యక్రమంలో నాతో పాటు పాల్గొన ప్రతి ఒక్క శ్రీకాళహస్తి కమిటీకి ప్రత్యేక విప్లవాభి వందనాలు మన అందరి సహకారం ప్రతి విషయంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి ముని చందు, ఏరియా అధ్యక్షులు శివ, వేణు, చరణ్, మహేష్, నీరజ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## కాణిపాకం గణనాధుని సేవలో పలువురు ప్రముఖులు

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారని తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి,,కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ,భారత మాజీ ప్రధాన మంత్రి దేవేగౌడ తనయుడు కర్ణాటక మాజీ మంత్రి, ప్రస్తుత కర్ణాటక శాసన సభ్యులు హెచ్ డి రేవన్న,హింధు పురం పార్లమెంట్ సభ్యులు బి కె పార్థసారథిలు వంటి పలువురు ప్రముఖులు వేరు వేరుగా కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఈవో పెంచల కిషోర్, ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఈవో కె.పెంచల కిషోర్, ఆలయ ఎఈఓ రవీంద్రబాబులు చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు,అందజేశారు.ఈ కార్యక్రమంలో ,పూతలపట్టు సి ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఆలయ మాజీ చైర్మన్ మణినాయుడు, కుమాసర్ ఆలయ సూపర్ డెంట్ ,వాసు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిట్టిబాబు చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ఆలయాలు ముస్తాబు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వెదురుకుప్పం మండలంలోని పలు ఆలయాలు ముస్తాబయ్యాయి. మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసివున్న వన వేణుగోపాల స్వామి ఆలయం పుష్పాలతో అలంకరించబడినది. ఉదయం పూజలు, అన్నదాన కార్యక్రమం, హరికథా కాలక్షేపం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వహకులు శివకుమార్ తెలిపారు. ఇదే రీతిలో డిఆర్ అండ్ కండ్రిగ గ్రామ సమీపంలో అరుణగిరి క్షేత్రములో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండమల్లేశ్వర స్వామి ఆలయం ప్రత్యేకంగా విద్యుత్ కాంతులతో ముస్తాబయింది. మండలంలోని పలు ఆలయాల లో వైకుంఠ దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లను కార్యనిర్వహకులు ఏర్పాట్లను చేశారు.



## కరుణాకర్ రెడ్డి ఇది నీకు తగునా : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** వైకుంఠ ద్వార దర్శనం టికెట్స్ కోసం జరిగిన తొక్కిసలాటలో ఐదు మంది మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. తొక్కిసలాటలో గాయపడి పద్మావతి మెడికల్ కాలేజిలో చికిత్స పొందుతున్న భక్తులను ఆయన గురువారం ఉదయం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ భక్తుల మనోభావాలను కించపరిచేలా మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారన్నారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వైసిపి కి ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదన్న సంగతి కరుణాకర్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ ఘటన పట్ల చింతించాల్సింది పోయి బుద్ధి లేకుండా కరుణాకర్ రెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. ప్రధాని మోది సహా పలువురు నాయకులు భక్తులు మృతి చెందిన ఘటనపట్ల చింతిస్తుంటే కరుణాకర్ రెడ్డి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. సిఎం



చంద్రబాబు నాయుడు, డిప్యూటీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను విమర్శించే స్థాయి కరుణాకర్ రెడ్డికి లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం మృతుల కుటుంబాలకు 25లక్షలు ఎక్స్ గ్రేసియ ప్రకటించిందని ఆయన తెలిపారు.

## ఈ ఘటన కు టీటీడీ నే బాధ్యత వహించాలి

### టిటిడి మాజీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ప్రపంచ నలుమూలల నుండి వచ్చే భక్తులకు సరైన సదుపాయాలు కూడా కల్పించలేని దుర్మార్గమైన పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని, అందుకు అధికారులు కూడా తమ నిర్లక్ష్యాన్ని పరాకాష్టకు చేర్చుకుని భక్తుల యొక్క మనోభావాలను సైతం దెబ్బతీస్తూ వారి ప్రాణాలను బలికుంటున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు, సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ధ్వజమెత్తారు. తిరుమల ఘటనపై ఆయన



తీవ్రంగా స్పందిస్తూ మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. వైకుంఠ ద్వార దర్శనం సమయంలో పెద్ద ఎత్తున భక్తులు వసారని తెలిసి కూడా అధికారులు సరైనటువంటి వసతులు కల్పించకుండా, ముందస్తు ప్రణాళిక లేకుండా ప్రభుత్వ అధికార యంత్రాంగం వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరంగా ఉందన్నారు. అంతమంది భక్తులు మరణించడం, తొక్కిసలాటలో ఎంతోమంది గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సలు పొందుతుండడానికి కారణం అధికారుల వైఫల్యమైన అన్నారు. తిరుమల లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారని డైవర్షన్ పాలిటిక్స్ చేసి తిరుమల పవిత్రతను మంటగలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదే తరహాలో వ్యవహరిస్తూ తిరుమలను రాజకీయ వేదికగా మార్చుకుంటున్నారని అన్నారు. దేవదేవుని దర్శనం చేసుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నా భక్తుల యొక్క ఆశ, ఆకాంక్షలను మంట గలిపి చివరికి వారి ప్రాణాలను సైతం బలి తీసుకున్న తీరు అత్యంత బాధాకరమన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలన్నారు. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వారు కోలుకునే వరకు అవసరమయ్యే ఖర్చులు అన్నీ కూడా ప్రభుత్వమే భరించాలన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో తిరుమల పవిత్రతను కాపాడి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టిటిడి బోర్డుతో పాటు, ఆనాటి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న చర్యలు ప్రపంచానికి తెలుసన్నారు. తిరుమల పవిత్రత గురించి మాట్లాడే కూటమి ప్రభుత్వంలోని పెద్దలు వైకుంఠ ద్వార దర్శనం విషయంలో జరిగిన ఘటనకు సమాధానం చెప్పాలన్నారు. భక్తుల మరణానికి కారకులైనటువంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంకు సంబంధించిన కార్యక్రమాలపై సంపూర్ణ అవగాహన ఉన్న అధికారులను బదిలీ చేసి అవగాహన లేనివారిని తమ రాజకీయ స్వలాభం కోసం ఏర్పాటు చేసుకున్న సీఎం ఇకనైనా కళ్ళు తెరిచి తిరుమల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## లక్ష డప్పులు వేయి గొంతులు సత్తా చాటుతాం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని



ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గోవిందు వాసు, మాదిగ యువసేన జిల్లా అధ్య క్షులు గూటూరు హజరత్ పిలుపుని చ్చారు. గురువారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సుప్రీం కోర్టులో వర్గీకరణకు అను కూలంగా తీర్పు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం కుట్రలో భాగమేనన్నారు.రేవంత్రెడ్డి వ్యక్తిగతంగా వర్గీకరణకు అనుకూ లంగా ఉన్న కుట్రలతో కొందరు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.ఫిబ్రవరి 7న నగరంలో నిర్వహించను న్న లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమంతో కుట్రలన్నీ ఛేదిస్తామనిహెచ్చ రించారు.గత 30 సంవ త్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంతో సామాజిక న్యాయంతో అలుపెరగని పోరాటం చేస్తూ ఎస్సీ మాది గ మరియు ఉప మాదిగ కులాలకు విద్యా ఉద్యోగ అన్ని రంగాలలో భారత రాజ్యాంగంలో పొందుపరి చిన అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లలో ఎవరి వాటా వారికి దక్కాలని నిరంత రంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేస్తే సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.ఏబిసిడి వర్గీకరణ త్వరగా చేయాలని వెయ్యి గొంతుకుల లక్ష డప్పుల ప్రదర్శనను చలో హైదరాబాద్ ద్వారా మాదిగల మండే గుండెచప్పుడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వర్గీకరణ ప్రజాస్వామిక ఆకాంక్ష కార్యరూపంలోకి వచ్చేంతవరకు విశ్రమించవ ద్దన్నారు.మాదిగల బల ప్రదర్శనకోసం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని జిల్లానుంచి పెద్దఎత్తున మాదిగలు, ఉపకులాలు,డప్పు కళాకారులు,రచయితలు తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట టౌన్ ఇంచార్జ్ మాసారం శ్రీనివాసులు మాదిగ,మాదిగ విద్యార్థి సమై క్య నియోజకవర్గం అధ్యక్షులు గోవిందు విష్ణు మాదిగ, కంటేపల్లి రాజేష్ మాదిగ,మొండెం రవి మాదిగ, మొండెం సురేష్,మావుదూరు మనోహర్, గోవిందు రామసుబ్బమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ దర్శన టోకన్ల జారీ తొక్కిసలాటను

## రాజకీయం చేయడం తగదు

**- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



**శాంతిపురం మేజర్‌న్యూస్:** బుధవారం 08-01-2025 రాత్రి తిరుపతిలో వైకుంఠ దర్శన టోకన్ల జారీ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 6 గురు మృతి చెందడం దురదృష్టకరం విషాదకరం మృతి చెందిన వారికి సంతాపం వ్యక్తం చేస్తూ వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు.మృతి చెందిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు . సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి హుటాహుటిన ముగ్గురు మంత్రులను పంపారు .అదే విధంగా మృతుల కుటుంబాలకు వొక్కొక్కరికీ 25 లక్షలుఎక్స్ గ్రేషియా ప్రకటించారన్నారు.మరియు హాస్పిటల్ లో ఉన్న క్షతగాత్రులను స్వయాన పరామర్శించినారు.ఈ దుర్ఘటన అందరి హృదయాల్ని కలిచివేసింది .ఈ దుర్ఘటనను రాజకీయం చేయడం తగదన్నారు.ఈ దురదృష్టకర సంఘటనను వైకాపా అధినేత , వైకాపా నాయకులు రాజకీయ లబ్ది కొరకు వాడుకోవాలని చూడటం , ప్రభుత్వం పై , ముఖ్యమంత్రి పై విమర్శలు చేయడం దారుణం , బాధాకరం.ఈ సంఘటనను రాజకీయం చేయటం వారికి తగదు పత్రికా ముఖంగా తెలిపారు.

# భక్తుల మృతికి ప్రభుత్వం, టీటీడీ, పోలీసుల నిర్లక్ష్యమే కారణం

**మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలి**

**బాధితులకు మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలి... కాంగ్రెస్ పార్టీ డిమాండ్**

**తిరుపతి రెవిన్యూ, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతిలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో బుధ వారం రాత్రి జరిగిన తొక్కిసలాట లో 6 మంది భక్తులు మృతి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం, టిటిడి, పోలీసుల సమన్వయ లోపం పటిష్ట చర్యలు తీసుకోకపో వడమే కారణమని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు ఆరోపించారు. తిరుపతి రుయా ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స పొందుతున్న బాధితులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరా మర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా టీటీడీ వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల మంజూ రుకు తిరుపతిలో భారీగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు విస్తృతంగా ప్రచారం చేయడంతో రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా తిరుపతికి భక్తులు వచ్చారన్నారు. దీంతో కౌంటర్ల వద్ద భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిందని చెప్పారు. ఈ సమయంలో భక్తులను క్రమబద్ధీకరించడంలో పోలీసులు, టీటీడీ పూర్తిగా విఫలం కావడంతో తొక్కిసలాట జరిగిందని అన్నారు. మృతి చెందిన ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, గాయపడ్డ ప్రతి ఒక్కరికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలలో ఒకరికి టీటీడీలో ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శనం కోసం వచ్చి భక్తుల మృతి చెందడం తీవ్ర ఆవేదన కలిగించిందని అన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ దైవ దర్శనం కోసం వచ్చినవారు మృత్యువాత పడటం తీవ్రంగా కలిచి వేసిందన్నారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఐరాల లోకేశ్వర్ రెడ్డి ఏఐసీసీ బీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, పిసిసి ఎస్సి సెల్ కన్వీనర్ బోయన నరేంద్ర, తిరుపతి జిల్లా ఎస్సీ విభాగం మాజీ అధ్యక్షులు చిత్తూరు శివశంకర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జ్యోతిశ్వర నాయక్, ఎన్ ఎస్ యు ఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తలారి గోపి, యువజన కాంగ్రెస్ తిరుపతి కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఫాతిమా షేక్ జయంతి



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఆధునిక భారత మహిళా విద్యా ప్రదాతలు సావిత్రీబాయి ఫూలే, ఫాతిమా షేక్‌లని ఐసీడీఎస్ సీడీపీఓ షేక్ మహబూబి అన్నారు. గురువారం గూడూరు సీఎస్ఎం ఉర్దూ పాఠశాలలో భారతదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 194వ జయంతి వేడుకలను ఇన్సాఫ్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ షేక్ మహబూబి మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతు న్నారన్నారు. సావిత్రీబాయి ఫూలే, ఫాతిమాషేక్ కలిసి 18వ శతాబ్దం లోనే బాలికా విద్యను ప్రోత్సహించేందుకు పునాది వేశారన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదన్నారు. ఫాతిమా షేక్ ను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉన్నతంగా ఎదిగేందుకు ఏకైక ఆయుధం విద్య మాత్రమేనన్నారు. బీఎస్పీ సీనియర్ నాయకులు నాశిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఫాతిమా షేక్ జీవిత చరిత్ర ఆంధ్ర రాష్ట్రంలోను పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఫాతిమా షేక్, సావిత్రీబాయి ఫూలే చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు పెన్నులు, మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం ప్రముఖ చరిత్ర పరిశోధకులు రచించిన సావిత్రీ బాయి ఫూలే పుస్తకాలను విద్యార్థులు, ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు, షేక్ కాలేషా, నాశిన భాస్కర్ గౌడ్, ఎండీ. అన్వర్ బాష, టీ. వెంకట్రామిరెడ్డి, షేక్ జమాలుల్లా, వలీ అహ్మద్, షేక్ హాషిం, సయ్యద్ మదార్, ఉర్దూ స్కూల్ ఉపాధ్యాయులు సుభాని, జమీర్, హుస్నా, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎల్. స్వరూపరాణి, అంగన్వాడీ కార్యకర్త నాగూరమ్మ తదితరులు పాల్గొన్నా

# జేవీవీ ఆధ్వర్యంలో గర్భిణీలకు ఆహారం



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు మూలి కిషోర్ రెడ్డి దాతృత్వంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆహారం పంపిణీ చేశారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో నిరుపేద గర్భిణీ స్త్రీలకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, డాక్టర్ రాజా చేతులమీదుగా భోజనాలు పంపిణీ చేయడమైనది. డాక్టర్ షరీనా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత 10 సంవత్సరముల నుంచి నిరంతరాయంగా పేద గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ చేయడం చాలా సంతోషకరమన్నారు. జన విజ్ఞాన వేదిక సేవలు అజరామర మని అలాంటివారు ఈ సమాజానికి ఎంతో అవసరమని వారి జాడల్లో అందరూ నడిస్తే ఒక మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, రామమోహన్, పురుషోత్తమరావు, ప్రభాకర్, సుబ్బారావు, ఆనంద్, ఇబ్రహీం, బాబు, జగదీష్, శ్రీనివాసా చారి, సుమన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## తిరుపతి బాధితులకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, కలెక్టర్ అధికారుల

# పరామర్శ దృశ్య మాలిక






